2017

# ప్రగతి పత్రిక

భాష, సంస్కృతి, సంప్రదాయము




సెంట్రల్ ఒహాయో తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF CENTRAL OHIO

Get the smile of **your dreams**-and the care **you deserve**

DUBLIN METRO DENTAL
GROUP
Cosmetic, General & Implant Dentistry

www.DublinMetroDental.com
(614)766-5600

Aparna Sadineni, DDS, AAACD, MAGD, FICOI



## A COMMITMENT TO DENTAL EXCELLENCE

**Dr. Sadineni** is dedicated in providing gentle dental care in a friendly and caring environment. She is trained to use the most technologically advanced dental equipment – helping to eliminate the pain and discomfort associated with traditional dentistry.

- **Affordable Dental Care For Adults & Children**
- **Most Dental Insurance Plans Accepted**
- **New Patients Always Welcome**
- **Refer A Friend & Earn $25 Dollars Credit**

**USE THEM BEFORE YOU LOSE THEM!!**

HAVE YOU USED YOUR DENTAL INSURANCE
## BENEFITS FOR 2017?




Your Dental Insurance policy allows for a certain dollar amount of coverage each year. If your maximum coverage benefit is not used before **DECEMBER 31ST 2017**, you lose those benefits and they will not carry over to the next year.

**Don't Throw Your Dental Insurance Benefits Away,**
FOR A BRIGHTER, **HEALTHIER SMILE CALL US TODAY! (614) 766-5600**

Check Our Patients Before & After Smile Gallery At:

**Website:** www.DublinMetroDental.com
**Address:** 420 Metro Place South, Suite: B
Dublin, Ohio 43017
**Connect:** /DublinMetroDental

Like Our Facebook page at
www.Facebook.com/DublinMetroDental
to enter to

**WIN IPAD AIR 2**



DRAWING **DEC 29TH, 2017**

**Same Day Emergencies And Evening & Saturday Appointments Available**

# అధ్యక్షుని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలెడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా,
పొగడరా నీ తల్లి భూమి భారతిని,
నిలపరా నీ జాతి నిండు గౌరవము."

సెంట్రల్ ఒహాయో లో నివసిస్తున్న తెలుగువారందరికీ మీ నాగేశ్వరరావు మన్నే తెలుపుకొంటున్న కృతజ్ఞతాభినందనములు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

గత 16 సంవత్సరములుగా కొలంబస్ నగరములో నేను నిర్వర్తిస్తున్న అన్ని సేవా, భాష, సాంస్కృతిక కార్యక్రమాలకి ఇతోధికంగా మీ అందరి తోడ్పాటు, ప్రోత్సాహం అందిస్తూ, నన్ను మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి, మహోన్నతమైన తెలుగు సంస్థ టాకో కి అధ్యక్షునిగా నియమించినందుకు మీ అందరికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, నాకు అన్ని విధాలా సహాయ, సహకారాలందించిన మా కార్యవర్గ సభ్యులకు, స్వచ్ఛంద సేవకులకు, టాకో సభ్యులకు, దాతలకు, మిత్రులకు మరియు నేను ఈ బాధ్యతను నిర్వహించటంలో తమ వంతు తోడ్పాటు అందించిన నా కుటుంబ సభ్యులకు, నా కృతజ్ఞతలు.

ఈ సమయంలో గత సంవత్సరకాలంగా టాకో ఆధ్వర్యంలో జరిగిన వివిధ సేవా, సాంస్కృతిక కార్యక్రమాల గురించి అవలోకన చేసుకోవడం బాధ్యతగా భావిస్తూ, వివరించుకుంటున్నాను.

ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరము కూడా మన తెలుగు ముఖ్యపండుగలైన సంక్రాంతి, ఉగాది, దీపావళి పండుగలు అత్యుత్సాహముతో, తెలుగు సంప్రదాయ అలంకరణలతో పాటు వైవిధ్యభరితమైన ప్రదర్శనలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.

ఈసారి వినూత్నంగా సంక్రాంతి ముగ్గులపోటీ విజేతలకు సాంప్రదాయబద్ధంగా చీరలు బహుకరించటం జరిగింది. మొదటిసారిగా ప్రతిభావంతులైన తెలుగు ఉన్నతపాఠశాల విద్యార్థులకు 'విద్యార్థి రత్నా అవార్డులు, విశిష్ట సేవాతత్పరులైన తెలుగు ప్రముఖులకు 'సేవారత్న' అవార్డులు బహూకరించడం జరిగింది.

అలాగే 'మాతృభూమి' కార్యక్రమం ద్వారా దాతల నుంచి విరాళాలు సేకరించి వాటిని వివిధ సంస్థల ద్వారా అమెరికా తుఫాను బాధితులకు, ఆపదలో ఉన్న క్యాన్సరు బాధితులకు సహాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం టాకో వేసవి వనభోజన కార్యక్రమాలు కూడా రద్దు చేసి, తద్వార మిగిలిన సొమ్మును కూడా తుఫాను తదితర సేవాకార్యక్రమాలకు వినియోగించడమైనది. దీపావళి వేడుకల్లో డబ్లిన్ మేయర్ **గ్రెగొరీ పీటర్సన్** మరియు పోలీసు చీఫ్ **హీన్జ్ వాన్ ఎకర్ట్సబర్గ్** ముఖ్య అతిథులుగా పాల్గొని టాకో తరుపున సేవా సంస్థలు "రెడ్‌క్రాస్" మరియు "యునైటెడ్ వే" లకు విరాళములను అందచేయడము జరిగింది.

మాతృభూమి ఆహారశాలకు సహకరించి ఘనవిజయానికి తోడ్పడిన స్వచ్ఛంద సేవకులకు నా ప్రత్యేక నా కృతజ్ఞతలు.

ప్రముఖ సాహిత్యవేత్త, తెలుగు భాషాభిమాని, అనర్గళ వాచస్పతి, భారత రాజ్యసభ మాజీ సభ్యుడైన శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారిని కొలంబస్‌కు ఆహ్వానించి, వారి ఉత్తేజభరితమైన ప్రసంగం వినే అవకాశం అందరికి కలిగించడమైనది.

ఇలా ఎన్నో వినూత్నమైన ప్రత్యేక కార్యక్రమాలు, ముఖ్యంగా 'రూపం-విరూపం', ప్రముఖ సంగీత కళాకారులు సునీత, వందేమాతరం మరియు రేవంత్ లచే సంగీతవిభావరి కార్యక్రమాలు, చంద్రబోసు గారిచే మాట-పాట, తెలుగు సినీతారలు స్వాతి, నిఖిల్, రెజీనా మరియు లాస్యతో వినోదభరితమైన కార్యక్రమాలెన్నో విజయవంతంగా జరుపుకున్నాము.

కొలంబస్‌లో మొదటిసారిగా అన్ని తెలుగుసంఘాలు ఒకత్రాటిపైకి తెచ్చి, ఉమ్మడిగా 'తెలుగు విజయం', వాలీబాల్ పోటీలు జరపడం ఒక ముఖ్య ఘట్టం. స్త్రీలకు ప్రత్యేకంగా 'సఖి' కార్యక్రమం నిర్వహించడం ద్వారా మహిళల పట్ల శ్రద్ధ, అభిమానం తెలుపుకుంటున్నాము.

పారదర్శకత కోసం సంస్థ యొక్క ఆర్థిక సమాచారాన్ని సభ్యులకు దీపావళీ వేడుకల్లో సమర్పించబడినది.

అలాగే కొలంబస్ పట్టణంలో మొదటిసారిగా తెలుగు పుస్తక ప్రియుల కొరకు, 'తెలుగు గ్రంథాలయం' ఏర్పాటు చేయడం జరిగింది. టాకో వెబ్‌సైట్లో సభ్యులు ప్రకటనలు చేసుకొనే సౌలభ్యతకు క్లాసిఫైడ్ ఏర్పాటు చేయబడింది.

సంవత్సరంలో దాదాపు 20కి పైగా ఎన్నో ఉపయోగకరమైన, వినూత్న కార్యక్రమాలు నిర్వహించుటకు అవకాశం ఇచ్చి, ప్రోత్సహించిన మీ అందరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుకొంటూ, రాబోయే నూతన కార్యవర్గానికి కూడా ఇదే తోడ్పాటు అందిస్తారని ఆశిస్తూ.....

మీ,
భవదీయుడు
**మన్నే నాగేశ్వరరావు**
సెంట్రల్ ఒహాయో తెలుగు సంఘం

ప్రగతి పత్రిక

# సంపాదకీయం

జీవనదిలాంటి తెలుగు ప్రవాహ పరవళ్ల మాధుర్యం ముందు తరాల వారికి అందించి, రుచి చూపించాలన్న తాపత్రంతో కొలంబస్ పట్టణంలో ప్రారంభించబడి, దిన దిన ప్రవర్ధమానంగా ఎదుగుతున్న TACO సంస్థకు, దాన్ని సమర్ధవంతంగా నడిపిస్తున్న కార్యవర్గానికి, తెలుగువాడిగా, తెలుగు అభిమానిగా హృదయపూర్వక అభినందనలు.

గత సంవత్సరకాలంలో ఈ సంస్థ దిగ్విజయంగా నిర్వర్తించిన అనేక కార్యక్రమాలలో, ముఖ్యంగా కొన్ని వినూత్నంగా, ఉపయుక్తంగా, సంస్థ ఆశయాలకు అనుగుణంగా ఉండి, వాటి గురించి అవలోకనం చేసుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి.


ప్రతి యేడాదిలాగా ఈసారి కూడా తెలుగు అక్షరమాల కార్యక్రమంలో అన్ని వయస్సుల, అన్ని తరగతుల తెలుగువారి ప్రాతినిధ్యంతో ఆహ్లాదకరంగా అందరి మన్ననలు పొందినది. తరువాత TACO వారు తెలుగు భాషాభిమానులకు ఈ సంవత్సరము అందించిన దసరా కానుక 'తెలుగు గ్రంథాలయం'.

తాను వెలుగుతూ, ఆ వెలుగు అందరికీ పంచేదే తెలుగుతేజం అన్నట్లుగా, ఈ సం॥ము TACO వారు కొన్ని వేసవి కార్యక్రమాలు మానుకొని, తద్వారా సమకూరిన ఆదాయంతో ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన వారి సహాయార్థం, ఇతోధిక సహాయాన్ని ప్రాంతీయ డబ్లిన్ పట్టణపు మేయర్ ద్వారా అందజేయడం మన తెలుగువారి సౌహార్ద్రత, సేవాతత్పరతని అందరికీ తెలియపరచిన విధానం చాలా ముదావహనీయం.

అలాగే అందరినీ కలుపుకొని, అందరితో కలసిన్నవారిని, కొలంబస్ పట్టణంలో ఉన్న అన్ని తెలుగు సంఘాలవారిని ఒక్క త్రాటిపైకి తెచ్చి, సంయుక్త ఆటలపోటీలు 'తెలుగు విజయం' నిర్వహించడం ద్వారా, మనందరం ఒకటే అన్న అత్మీయభావాన్ని కలిగించడం చాల సంతోషకరమైన విషయం.

TACO కార్యనిర్వహాక వర్గం చేస్తున్న అన్ని కార్యక్రమాలకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేస్తూ, గత సంవత్సరం TACO కి మరింత వన్నె చేర్చిన మన్నే గారికి కృతజ్ఞతలు, ఈ సంవత్సరము మరింత కాంతి తేవాలని శ్రీకాంత్ గారికి అభినందనలు తెలియజేస్తూ......

**- చంద్ర రాయల.**



**Dr. KAMINENI SRINIVAS**
Minister for Health, Medical
Education & Family Welfare,
Govt. of Andhra Pradesh
Hyderabad.

Office Address :
Room No. 301,
3rd Floor, J-Block,
A.P. Secretariat,
Hyderabad - 500 022.
Office Telephones Nos. :
040-23455976
040-23451135

## MESSAGE

I am happy to know that the Telugu Association of Central Ohio (TACO) is celebrating its Annual Diwali Event on 11th November, 2017 at Dublin (Columbus), Ohio and that a souvenir is being brought out to mark the occasion. I am glad to learn that TACO is one of the oldest Telugu Associations in Central Ohio catering to the cultural, social and literary needs of the Telugu people in Ohio. I am also glad to note that TACO has started Telugu library in Columbus, apart from organize and promote literary, cultural, educational, social and community activities of the Telugu people living in Central Ohio. amongst the younger generations of Telugu people.

I compliment all the office bearers of TACO for taking time out of their busy schedules for promoting Telugu Samskriti, Sampradayam and Sahityam by organizing Telugu festivals, literary events and other such activities. I hope the Celebrations planned for 11th of November, 2017 will further foster brotherhood and promote oneness among the Telugu speaking people in Central Ohio. I send my greetings and good wishes to one and all there.

Dr Kamineni Srinivas



# 2017 Executive Committee

*Front Row :*

*Jagannath Chalasani, Jyothi Pudhota, Nageswara Rao Manne Radhika Manne, Harika Kommuri, Pratima Suravarapu.*

*Second Row :*

*Venu Battula, Vijay Kakarla, Naresh Gandham, Vinod Kosike, Subrahmanyam Kasichainula, Darshini Manne, Srikanth Munagala, Hanuman Kanaparthi, Ravi Vanguri, Srinivas Polina.*

*Missing from Group Picture :*

*Prasad Kandru, Latha Sadineni, Venkat Kanaka, Mahendranath Vanne, Shirdi Gomathi, Aparna Konanki, Vathsa Yerramsetty, Vaishnavi Labhisetty, Vamsi Vanguri, Suvan Polina and Praneetha Battula*

# INDEX


టాకో అధ్యక్షుని సందేశం ........................................................ 3
సంపాదకీయం ...................................................................... 4
టాకో ఎగ్జిక్యూటివ్ కమిటీ – 2017 ................................................ 6
టాకో ధర్మకర్తలు, ధర్మకర్తల సందేశం, వర్కింగ్ కమిటీ ..................... 8,9
స్పాన్సర్స్, వాలంటీర్స్‌కు ధన్యవాదములు .................................... 10
టాకో లైఫ్ మెంబర్స్ ........................................................... 11
సంక్రాంతి ముగ్గుల పోటీలు ..................................................... 13
సంక్రాంతి సంప్రదాయము ................................................... 15,17
సంక్రాంతి సంబరాలు ...................................................... 19,21
ఆంధ్ర ప్రశస్తి ...................................................................... 23
అక్షరమాల పోటీలు ......................................................... 25,27
సువర్ణాక్షరమాల ............................................................... 29
టాకో సభ్యులు వివిధ సందర్భాలలో దిగిన ఛాయాచిత్రములు ............. 31
అక్షరమాల విజేతలు ......................................................... 32
సాహిత్యగోష్ఠి ................................................................... 33
డా॥ సి. నారాయణరెడ్డి (సి.నా.రె) ......................................... 35,37
కవితలు ........................................................................ 39,41
ఉగాది వేడుకలు ......................................................... 43,45,47
మ్యూజికల్ కన్సర్ట్ ................................................................ 49
వాళ్ళనుండి నేను .................................................................. 51
టాకో తెలుగు గ్రంధాలయం ప్రారంభోత్సవం .................................. 53
బి.హెచ్.టి. గురుకుల్ తెలుగు బడి ........................................ 55, 57
మనదేశానికి దూరంగా (మనబడి) .............................................. 57
రూపం – విరూపం (సుప్రసిద్ధ 'బ్యూటీ అండ్ ద బీస్ట్' షో) ................... 59
శ్రీ సాయి బాలవిహార్ తెలుగు బడి ............................................ 61
మాతృభూమి కోసం ................................................................ 63
మా రామబ్రహ్మం .............................................................. 65-70
సఖి (మహిళా దినోత్సవ వేడుకలు).............................................. 71
దీపావళి వేడుకలు .......................................................... 72,73
ఆటల పోటీలు ........................................................... 75,77,78
టాకో 5కె రన్ / వాక్ ............................................................. 78



## 2017 Board of Trustees

*Sridhar Vegesna, Murali Putti, Radhika Dega,*
*Ashoka Kamineni and Satish Singampalli.*

## Working Committees - 2017

### TACO Life Membership and Foundation Fund Management Committee

1. Srinivas Sanga
2. Jagannath Chalasani
3. Shyam Movva

### TACO Membership Committee

1. Ramakrishna Uppala
2. Narendra Ruka
3. Kishore Kurri
4. Naveen Lingamaneni
5. Krishna Kancherla

### Constitution and Election Committee

1. Hanumantha Rao Unnava
2. Vinod Dega
3. Suresh Pudhota

### TACO Educational and Literary Committee

1. Sreenivas Polina
2. Rajasekhar Godavarthy
3. Venu Ravipati

# టాకో ధర్మకర్తల (ట్రస్టీస్) సందేశం

**సెంట్రల్ ఒహాయో తెలుగు సంఘం**
**సభ్యులందరికీ మా నమస్సుమాంజలి**

## 2017వ సంవత్సరపు టాకో కార్యవర్గం

మన్నే నాగేశ్వరరావుగారి అధ్యక్షతన ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది.

టాకో ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న అనేక భాషా, సాంస్కృతిక, క్రీడాకార్యక్రమాలతోపాటు ఈ సంవత్సరం మరి కొన్ని వినూతన్న కార్యక్రమాలకు శ్రీకారంచుట్టి, వాటన్నింటినీ చాలా సమర్ధవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలను అందుకుంది. ఉదాహరణకు :

- ప్రఖ్యాత సినీ నేపధ్యగాయనీగాయకులు సునీత, వందేమాతరం శ్రీనివాస్, ఇండియన్ ఐడల్ రేవంత్ మొదలైన వారితో నిర్వహించిన సంగీత విభావరి.
- అక్షరమాల సాహిత్యగోష్ఠి, ప్రముఖ భారతీయ మరియు స్థానిక తెలుగు సాహితీవేత్తలతో తెలుగు సాహితీ గోష్ఠి.
- రూపం-విరూపం : సుప్రసిద్ధ 'బ్యూటీ అండ్ ద బీస్ట్' షోను తెనుగీకరించి ప్రదర్శించబడిన వినూత్న నృత్యరూపకం.
- సేవారత్న, విద్యార్థిరత్న పురస్కారాలు.
- తెలుగు గ్రంథాలయ స్థాపన
- సఖి : మహిళాదినోత్సవం
- మాతృభూమి చారిటబుల్ సంస్థ : ఈ సంస్థ కోసం ఫుడ్ స్టాల్స్ నిర్వహించి, విరాళాలు సేకరించి వాటిని కేన్సర్ బాధితులయిన తోటి తెలుగువారి అవసరార్థమేగాక ఇటీవల అమెరికాలో విధ్వంసం సృష్టించిన తుఫాను బాధితుల సహాయార్థం కూడా వినియోగించడం హర్షదాయకం.
- తెలుగు విజయం టోర్నమెంట్ : స్థానికంగా ఉన్న అన్ని తెలుగు సంఘాలను సమన్వయపరచి వారందరితో కలసి వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్లు సంయుక్తంగా నిర్వహించడం ఆనందదాయకం.

దీనివలన స్థానిక తెలుగు సంఘాల మధ్య సద్భావ వాతావరణం నెలకొని అన్ని సంఘాలు ఐకమత్యంతో పయనించడం ఒక శుభపరిణామం.

ఇటువంటి ఎన్నో కార్యక్రమాలను టాకో వారు మా ట్రస్టీల సలహాలను, సూచనలను పాటిస్తూ ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు. ప్రతి కార్యక్రమ నిర్వహణలోనూ వచ్చే ఆదాయ, వ్యయ వివరాలను, బ్యాంకు ఖాతాల వివరాలను తరచుగా ట్రస్టీలకు అందిస్తూ సమన్వయంతో పనిచేశారు.

టాకో ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వర్తించేవారు.

ట్రస్టీ కార్యవర్గ బాధ్యతలను మేము సక్రమంగా నిర్వర్తించడంలో మాకు ఎల్లవేళలా సహకారం అందించినందుకు టాకో కార్యవర్గ సభ్యులందరికీ మా ధన్యవాదాలు.

మన టాకో సభ్యులందరి సహకారంతో, దాతలు మరియు వివిధ వ్యాపార సంస్థల ఆర్థిక సహాయంతో ప్రగతిపథంలో సాగుతోంది. మన ఈ సంస్థ పదికాలాల పాటు సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాము. దానికి మీ అందరి సహాయ, సహకారాలను ఎప్పటికీ అందిస్తారని ఆశిస్తూ....

# Special Thanks to TACO 2017 Sponsors

## Grand Sponsors

Suhail - BestBrains, Anju & Aruna Vallabhaneni, Aparna Sadineni & Kishore Nadella,Vinod & Radhika Dega , Dr Veeraiah Chowdary & Lakshmi, Srikanth & Chandana Gaddem, Sudheer & Veena Gaddem, Jagadish & Manjusha Prabhala, Prasad Kota & Anand Kota, Dr Chowdary & Dr Sujana Rayani, Surya & Vijaya Rudraraju, Tutoring Club, Hyderbad House, Rockford Homes, Linworths Pharmacy, Venu & Jhansi Talasila, New York life Insurance ( Erik & Jason )

## Event Sponsors

Ashok & Vishala Ellendula, Ramana and Parvathi Malakalapalli, Dr Srihari Dandapantula, Bapaiah & Latha Koneru, Ravi Kunduru, Venkat Kollipara, Dr Naveen Bekkam, Dr Chandra Veerla, Dharma Ramineni, Dr Sridhar & Anita Guduri, Jagan & Purnima Chalasani, Kesava Reddy & Sailaja Murukuti, Dr Prasanthi Vaadhi, Dr Koteswara Rao & Dr Susheela, Dr Vinitha Reddy, Sid Shah, Sanjay Sadhan, Sridhar Nannapaneni, Subhas Jatana, Garudavega, Venu and Sarita Ravipati, Mohan Viddam, Godavari, Dakshin, Sridhar Nannapaneni.

## VIP Sponsorship

Susheel & Kalpana Mamidala, Venkat & Sarita Miriyala ,Suresh and Arpita Dandu, Jayaram & Bhagya Akula, Satish Singampalli, Ramesh Reddi Kolli, Ravishankar & Sarswati Kuruganti, Koteswara Rao Bodepudi, Murthy & Jaya Samanthula, Yaswanth Reddy, Dr Chowdary & Dr Srujana Rayani, Geeta Tummala, Ramarao & Vasavi Gudhe, Nalini Screen8 (Midwest Movies), Srinivas Guntapalli, Murali & Madhavi Putti, Hari & Srilakshmi Kosaraju, Srinivas & Aparna Sanga, Suresh & Jyothi Phudota, Ravikanth Gudhe.

Special thanks to Bishun Pandey, Dr Raj Tripati, Bharatiya Hindu Temple, Krishna Jallipalli, SV Temple, Srikanth Paruchuri, Sai Baba Temple.

# Special Thanks to TACO 2017 Volunteers

Keerthi Kaushik, Akash Kosaraju, Alekya Polina, Anitha, Anitha Edpuganti., Anvesh Pendyala, Apparna Sanga, Archana, Arti Vaddi, Aruna Pais, Asha Paruchuri, Avinash Kosaraju, Chakradar, Chowdary Nekkanti, Damyanti Nelakruthi, Darshini Manne, Deepti Rudraraju, Devi Nelakruthi, Harika A., Ramana Malakalapalli, Harsha Kamineni, Harsha Kopuri, Harsha Raparla, Jagadesh A., Jaisree Polina, Jathin Chalasani, Jayasree Yerramsetty, Jhansi T, Kalyani Mavuleti, Kavitha Vatti, Keerthi T., Kishore Gajula, Krishna Kancharla, Lakshmi Ancha, Lakshmi Talasila, Lasya Kopuri, Lasya Navuluri, Latha S., Madhu Ballekari, Mahesh Bhavirisetty, Murali Surapaneni, Naga Babu, Nandana Kosaraju, Narasimha Ippala, Narasimham Peri, Narender Rooka, Narendra, Naveen Lingamaneni, Neelima Vegesna, Padmanabha Reddy, Phani Donepudi, Pradeep Chandanam, Pranitha Battula, Prasad Nelakruthi, Prasad Raju, Radha Vanguri, Radhika Koneru, Raj Kumar Vantipalli, Rajanikanth, Rajesh Sakhamuru, Rajitha Mallavarapu, Ram Uppala, Phani Sadineni, Rama krishna Inturi, Rama Pratipati, Ramana M, Ramesh Pavolu, Ranga Gullapali, Ravi Karnati, Ravi Kumar Kamtam, Ravi kumari Durvasula, Ravikanth Gudhe, Reddy Kovvuri, Rohil Paruchuri, Sachin Reddy Podduturi, Sai Bukapatnam, Saigopal Bukkapatnam, Sandhya Kanaka, Saritha Nandimala, Saritha Ravipati, Shyam Movva, Smriti Sakhamuru, Sridhar Vegesna, Srikanth Gunday, SriLakshmi Kosaraju, Srinivas Paruchuri, Kanthi Vadrevu, SubbaRao Konakalla, Sudha Kasichainula, Sudheer Kopparam, Sudheer Kumar Manda, Suhasini, Supriya, Suresh Phudota, Usha Dasari, Sushma Paruchuri, Suvan Polina, Swamy Kavali, Tika Krishnamoorthy, Ujjwal Kumar Byrapaneni, Usha Sakhamuru, Vasanthi, Veeresh Vulligadla, Venkat Kosaraju, Chakradhar Reddy, Srikanth Paruchuri, Venkata Ramana Suravarapu, VenkataRamana Pattipati, Ravi Samineni, Venu Ravipati, Vijay Pichika, Vikram Racherla, Vineela Reddy, Asha Paruchuri, Usha Sakhamuri, Phani Potluri, Jhansi Talasila, Narahari Kantamneni, Hari Kosaraju, Seshaiah Pendyala, Ramarao Kannepalli, Prakash Parem, Srikanth Potineni, Ganesh Vatyam, Satya Yerramsetty, Naveen, Bhaskar Raju Rudraraju, Srivital Choppara, Chandra Rayala, Koti Bodepudi, Ramesh Rayala, Srinivas Sanga, Venkat Kollipara, Geetha Noori, Ram Revur, Sriram Sunkara, Ashoka Kamineni.

# TACO Life Members

| | | | |
|---|---|---|---|
| Anil Gogineni | Aparna Gogineni | Mohan Rachuri | Rathna Rachuri |
| Ashok Kamineni | Rajakamala Kamineni | Anand Kota | Praveena Kota |
| Bapaiah Koneru | Latha Koneru | Geetha Tummala | |
| Choudary Nekkanti | Neelima Nekkanti | Satish Singampalli | Bharati Simgampalli |
| Hari Kosaraju | Sri Lakshmi Kosaraju | Harsha Kamineni | Kiranmayi Mikklineni |
| Hanumantha Rao Unnava | Vasundhara Unnava | Nageswara Rao Manne | Radhika Boppana |
| Jagannath Chalasani | Purnima Chalasani | Shiva Pattisapu | Padma Pattisapu |
| Mahesh Pokala | Swarna Latha Pokala | Jagadish Prabhala | Manjusha Prabhala |
| Shyam Movva | Sirisha Donepudi | Phani Potluri | Kavitha Potluri |
| Murali Putti | Madhavi Potla | Koteswara Rao Bodepudi | Purna Jyothi Karusula |
| Padmanabhaeddy Iragamreddy | Sangeetha Macharla | Saigopal T Bukkapatnam | Sabitha T |
| Rajesh Sakhamuru | Usha Sakhamuru | Bukkapatnam | |
| Ramakrishna Garneni | Srujana Garneni | Chandra Rayala | Suryaaruna Rayala |
| Rama Rao Gudhe | Vasavi Gudhe | Srikanth Paruchuri | Uma Devi Chigurupati |
| Ramesh Kolli | Shamalatha Kolli | Satya Yerramsetty | Jaya Yerramsetty |
| Ravi Samineni | Sharmila Samineni | Subba Reddy Kovvuri | Radhika Kovvuri |
| Sridhar Kesani | Sunisha Motaparthi | Vijaya Badiga | Madhuri Musunuri |
| Sridhar Nannapaneni | Sushma Nannapaneni | Venu Edupuganti | Sunita Edupuganti |
| Srinivas Sanga | Lakshmi A Sanga | Srinivas Polina | Jayasri Polina |
| Suresh Pudhota | Jyothi Pudhota | Hanuman Kanaparthi | Kamala Bhogadi |
| Venkataramana Patthipati | Varudhini Patthipati | Srikanth Munagala | Uma Munagala |
| Vinod Dega | Radhika Dega | Ranadhir Srivastava | Disha Srivastava |
| Prasad Kota | Aruna Kota | Sridhar Vegasina | Neelima Vegasina |



Certified Teachers | Common Core Curriculum | Non-Repetitive Material | Onsite Grading



BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

as low as $89* per month

*Limitations apply

## CERTIFIED TEACHERS
## COMMON CORE CURRICULUM

**ABACUS**
Can your child calculate 394 x 487 within a matter of seconds without a calculator?
Yes, we can improve your child's speed and accuracy in math while developing his/her photographic memory.

**MATH**
Is your child bored of repetition?
Our non-repetitious program challenges and motivates your child to learn and love math.

**ENGLISH**
Is your child getting enough nourishment in English?
Our English program includes Reading Comprehension, Intensive Writing, Spelling, Vocabulary and Grammar to help your child excel in all areas of English.

**G.K.**
Does your child learn beyond what is taught in school?
We provide the first and only available GK program in the U.S. designed to make your child a global competitor.

**HW HELP**
Need your child to complete their homework and relax with you at home?
Our dedicated teachers can help your child complete their homework at our centers. With scheduling flexibility and consistent quality, your child can finish their work when they need to, so they can have fun and enjoy with you at home.

www.facebook.com/bestbrainscolumbusohio

**DUBLIN**
2760 Festival lane (Sawmill & Rt 161),
Dublin, OH 43017.
columbus@bestbrains.com
614-427-0000

**POLARIS**
8893 Commerce Loop Drive
(S.Old St & Polaris Pkwy)
Columbus, OH 43240
polaris@bestbrains.com
614-427-0000

www.bestbrains.com

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

































# BUILD YOUR FUTURE

**1st Floor Guest Suites • Olentangy Schools • Floorplan Customization**









"We decided to go with Rockford because we loved the Rockford floor plans and the flexibility that Rockford gives to make changes to the standard designs."

The Beldon Family

1 **HARVEST POINT**
4087 Harvest Point Dr., Powell • 614-389-7060
*Starting in the $430's*

2 **OLENTANGY FALLS EAST**
5834 Benton Ln., Delaware • 740-201-8988
*Starting in the $410's*

3 **NORTH FARMS**
1323 Swanton St., Lewis Center • 740-548-9575
*Starting in the $350's*

4 **CLARK SHAW MOORS**
INFORMATION CENTER
4087 Harvest Point Dr., Powell • 614-389-7060
*Starting in the $330's*

**Visit our website for more information on our model home locations.**

rockfordhomes.net

2016 BIA Parade of Homes Award Gold Floor Plan Design

2016 BIA Builder of the Year

## సంక్రాంతి సంప్రదాయం

**కాలపురుషుడియొక్క రాశి చక్రంలో మకరరాశి పదవది. అంటే మనిషికి శిరస్సు వంటిది. ఈ బ్రహ్మాండానికి అటునుండి శిరస్సు ఈ మకరరాశి.**

అలాంటి మకరరాశిలో సహస్ర కిరణుడయిన సూర్యభగవానుడు ప్రవేశించే మహత్తర పుణ్యదినం కాబట్టి ఇది ప్రతి వ్యక్తికీ బ్రహ్మజ్ఞానం కలగటానికి, తన 'సహస్రారం'లోకి (ఆధ్యాత్మిక) సూర్యుడు ప్రకాశించటానికి అనువైన సమయం.

దీనికి కావలసిన గురూపదేశం, గురుపూజ, వేదపారాయణ వంటి కార్యక్రమాలను ఈ సమయంలోనే వేదకాలం నుంచీ శ్రద్ధాభక్తులతో ఆచారాలుగా పాటిస్తున్నారు. గురు అన్వేషణ-పూర్వకాలం బ్రహ్మజ్ఞానం కావలసిన శిష్యుడు చేతిలో దర్భలు, సమిధలు, పుష్పాలు తీసుకుని, శుచియై, సమగ్రతతో, వినయవిధేయతలతో "నాకు సరియైన భగవత్స్వరూపుడైన గురువెక్కడ దొరుకుతాడాని అన్వేషణ చేసేవారు.

జ్ఞానసముపార్జనకోసం గురువుని దర్శించిన శిష్యుడు తనకు బ్రహ్మజ్ఞానం ప్రసాదించమని వేడుకుని, ప్రార్థించే సమయమే ఈ 'సంక్రాంతి'. అందుకే అనాదిగా, పుణ్యకాలంగా అంటే ఆధ్యాత్మిక పర్వదినంగా పరిగణింపబడుతూ వస్తున్నది.

### ఆదివరహావతారం

అగ్రహాయణ – ఇష్టి అని యజ్ఞములలో అగ్రమైనటు వంటిది, యజ్ఞం ప్రారంభించే కాలం. ఈ కల్పం ప్రారంభంలో ప్రళయం వచ్చి ఈ ప్రపంచమంతా జలమయమైనప్పుడు ఈ భూమి సముద్రంలో మునిగిపోయి కొన్ని కోట్ల సంవత్సరాలు అలాగే నీళ్ళలో ప్రళయ స్థితిలో ఉన్నప్పుడు విష్ణుమూర్తి ఆదివరహావతారంలో ఈ భూమిని ఉద్ధరించినదీ ఈ మకర సంక్రాంతి రోజునే.

శ్వేత వరహా కల్పం ఆరంభంలో యజ్ఞ వరాహమూర్తి భూమిని ఉద్ధరించిందుకు సంకేతంగా ఈ పండుగ రోజున కూష్మాండ దానం చేస్తారు. ఈ రోజు గుమ్మడిపండును దానం చేస్తే సకల బ్రహ్మాండం విష్ణుమూర్తికి దానం చేసినట్టవుతుంది.

విష్ణురాశి మకరం. ఈ పవిత్రమైన మకరరాశిలోనే విష్ణు నక్షత్రమైన శ్రవణముఉంది. సృష్ట్యారంభంలో శ్రీమన్నారాయణుడు అనంతపద్మనాభ స్వామిగా బ్రహ్మకు సాక్షాత్కరించినది శ్రవణ నక్షత్రంలోనే ఈ కారణంచేత మకరరాశి విష్ణురాశి. అదే ఈ ధ్యాన శ్లోకంలో కూడా వర్ణింపబడుతుంది.

"ధ్యాయేత్సదా సవితృమండల మధ్యవర్తీ నారాయణ
స్వరసిజానన సన్నివిష్ట కేయూరవాన్ మకర కుండలవాన్ కిరీటీ"॥

మకరరాశియే తనకు కుండలములుగా కలిగినవారు, మకర సూర్యుడే తన కిరీటముగా గలిగినవాడు అయి సూర్యాంతరవర్తియే, ఆదిత్యుని మధ్యలో ఉన్న శ్రీమన్నారాయణ మూర్తి, మనకి ప్రత్యక్షంగా సాక్షాత్కరించేది మకర సంక్రమణ పర్వకాలంలోనే.

ఈ మకరరాశిలో ఆత్మస్వరూపుడైన సూర్యుడు ప్రవేశించే రోజు కాబట్టి విష్ణుమూర్తియొక్క ధ్యానానికి, విష్ణు ఆరాధనకూ ఒక మహత్తర పర్వదినం.

### వామనావతారం

వామనావతార ఘట్టంలో వామనుడికి బలిచక్రవర్తి మూడడుగుల నేలను దానం చేసినదీ ఈ పర్వదినం నాడే. రెండడుగులతో భూలోకం, భువర్లోకం, సువర్లోకం వ్యాపించి బ్రహాండమంతా కొలిచి, తన మూడవ పాదాన్ని బలిచక్రవర్తి శిరస్సున మోపి అతనిని పాతాళానికి పంపినది ఈ రోజే.

ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు చేసుకోవటం అనాదిగా మనకు వస్తున్న ఆచారం. అవి భోగి, సంక్రాంతి, కనుమ, భోగి పండుగ అనగానే మనసు స్ఫురించేవి భోగిపళ్ళు, భోగి మంటలు.

ఆవు పేడ పిడకలను వేసి యజ్ఞ దేవతలను తలుస్తూ, యజ్ఞకుండముగా భావిస్తూ, మా పాపములను పరిహరించి ప్రక్షాళనగావించి మ వజీవితాలను ధర్మమార్గంలో నడిపించమని వేడుకుంటూ, హారతి కర్పూరంవేసి వెలిగించి మంట వేస్తారు.

ఈ నెగడు వేదకాలము ఋషులు తాము సంవత్సరా రంభంలో వ్రేల్చిన ఆగ్రాహాయణి-హోమాగ్నికి ఇతి ప్రతిరూపమే... ఎందువల్లనంటే యజ్ఞం పూర్తయిం తరువాత యజ్ఞ విభూదిని సమిధ నుంచి తీసి నుదుట, గుండెలమీద భక్తితో రాసుకుంటూ సకల దోషాలు నివారించటానికి, అలానే ఈ భోగి మండల మసి పిల్లలకూ, పెద్దలకు కూడా దైవప్రసాదంగా భావించి నుదుట ఉంచుతారు.

అంతేకాకుండా ఈ 'భోగి' అన్న పేరుకు అర్థం ఏమిటి అని ఆలోచిస్తే సకల భోగములను ఇచ్చే యజ్ఞాగ్నియే ఈ భోగి మంట అని తెలుస్తుంది. భోగములను కోరువారు అగ్నిని

పూజించాలని సూచించే ఈ శ్లోకం గమనించదగినది.

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్
శ్రీయమిచ్ఛేత్ హుతాశనాత్

# Pharmacy that cares for you and about you






Pharmacist and Owner- Ripal Patel Graduated from The Ohio State University College of Pharmacy.

We believe in providing personal care and service at best prices.
**Free Home Delivery in Columbus Area**

**Easy Transfer - Call us today and we will do all the work**

ANY IN-STORE PURCHASE

**$5 off**

One coupon per customer. Certain restrictions may apply. See store for details. Non-prescription items only. Not valid on prescription co-pays or any government funded programs. Not to be combined with any other offers. No cash value. Expires: 12/31/2018. Valid only at: Linworths Pharmacy

2245 W DUBLIN GRANVILLE RD,
SUITE 103
WORTHINGTON, OH 43085

614-392-0960

WWW.LINWORTHS.COM

M-F: 9 A.M. – 7 P.M.
SAT: 10 A.M. – 4 P.M.
SUN: 10 A.M. – 2 P.M.

**Linworths Pharmacy**

Your Locally Owned Health Mart. PHARMACY

This pharmacy is independently owned and operated under a license from Health Mart Systems, Inc.

'శ్రియం' అంటే సిరిని, సంపదనూ, భోగమును ఇచ్చే అగ్ని భోగిమంటగా వ్రేల్చి అందులో అన్నీవేసి సర్వసమర్పణ హోమం. యజ్ఞార్పణంగా చేసి తిరిగి అన్నింటినీ పొందే విశ్వజిత్ (ప్రపంచాన్ని గెలుచుకునే) యాగంగా బలిచక్రవర్తి చేసిన ప్రాచీన ఇతిహాసాన్ని ఇది గుర్తుకు తెస్తుంది ఈ భోగిమంట వేడుక.

ఇది భోగిపళ్ళ వేడుక. ఇవి చిన్నారులను పెద్దలంతా దీవిస్తూ శిరస్సుపై పోసే రేగిపళ్ళ వేడుక.

## వేదవచనం

రెండవరోజయిన సంక్రాంతి నాటి ముఖ్యమైన ఆధ్యాత్మికమైన విధులు మూడు. స్నానము, పూజ, దానము. స్నానానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత చెప్పబడినది. సంక్రాంతి పర్వదినాన సూర్యోదయానికి ముందే నల్లనువ్వుల పిండితో శరీరానికి నలుగుపెట్టి, నువ్వులనూనె తలకుపట్టించి తలస్నానం చేయాలి.

నువ్వుల దానం, నల్ల నువ్వులతో హోమము చేయుట, తెల్ల నువ్వులు పంచదారతో, పాలతో కలిపి సేవించటం వల్ల శనిదోష నివృత్తి, ఆయుర్వృద్ధి, అకాల మృత్యుదోషం నివారింపబడతాయని శాస్త్ర వచనం.

నువ్వులతో శాంతిహోమం, మృత్యుంజయ హెూమం, నారసింహ సుదర్శన మంత్రాలతో సంక్రాంతినాడు హెూమము చేయవలెను.

తెల్ల నువ్వులతో దేవతలకు, నల్ల నువ్వులతో పితృదేవతలకు తర్పణం చేయాలి. ఈ సంక్రాంతి పుణ్యదినమును శివునకు ఘృతాభిషేకం చేయుటవలన మాఘ పుణ్యం కలుగుతుంది. దీనికి గట్టిక పేరిన నెయ్యిని ముద్దచేసి శివలింగముపైన ఉంచవలెను. దీనిపై కరిగిన నేతితో పంచసూక్తముల సహితంగా నేతి అభిషేకం చేయవలెను.

పౌష్య, మాఘ మాసముల సంధిలో వచ్చే అమావాస్యనాడు సూర్యుడు మకరరాశిలో ప్రవేశం చేస్తే అట్టి సంక్రమణ కాలమే అర్ధోదయ కాలము.

పగటిపూట వస్తే ప్రశస్తము, మధ్యాహ్నమునకు పూర్వమే సంభవించే అర్ధోదయ కాలమే పూర్తి ఫలితాన్ని ఇస్తుంది. ఆ సమయంలో ఏ కొంచెం దానం ఇచ్చినా మేరుపర్వతమంత పుణ్యమిస్తుంది.

అర్ధోదయ కాలంలో 'ఏ బ్రాహ్మణుడైనా బ్రహ్మతో సమానం' ఏ పుణ్య జలమయినా గంగతో సమానం' అని శాస్త్రవచనం, వేదవచనం, ఈ సంక్రాంతి పుణ్యకాలంలో పాయస దానము, కాంస్యపాత్ర దానము, సువర్ణలింగ దానము ప్రశస్తమైనవి.

బ్రహ్మ, విష్ణు, శివ ప్రతిమలను బంగారం లేదా వెండి లేదా కంచుతోగాని చేసినవి దానము చేయుటవలన సమస్త పృథ్విని దానంచేసిన ఫలితం కలుగుతుంది. పెరుగును దానం చేయుటవలన సంతాన సౌఖ్యము కలిగి వంశము సక్రమ మార్గంలో పయనించి కీర్తి గడింతురు.

వస్త్రదానం, మజ్జిగ, కంబళ్ళు దానం చేయుటవలన విశేష ఫలితాలు సమకూరుతాయి.

ఈ దానములు చేసిన తరువాత సజ్జ రొట్టెలు తినడం, పేరిన నేతితో చేసిన వంటకాలు తినటం, పెద్దలకు మ్రొక్కి వారి ఆశీర్వాదాలు పొందుట శ్రేయస్కరం, ఇక స్త్రీలకు విశేష సౌభాగ్యాన్ని ఇచ్చే పుణ్యవ్రత ఆచరణ విశేషం. అఖండ సౌభాగ్యాన్ని ఇచ్చే పసుపు కుంకుమల దానం ప్రశస్తం.

ఉదయమే గౌరీదేవికి, లక్ష్మీదేవికి, సరస్వతికి విధిపూర్వకంగా పూజచేసుకుని, పసుపు, కుంకుమ, పండు తాంబూలములతో మంత్రపూర్వకంగా ధారపోసి, వాటిని సౌభాగ్యవతులకు పంచిపెడతారు.

## భూగోళానికి ప్రతీకగా

సంధ్యా సమయంలో ఆవుపేడతో కలిపిన జలముతో వాకిలిలో కళ్లాపి జల్లి రంగవల్లులు తీర్చిదిద్ది, వాటి మధ్యభాగంలో ఆవుపేడతో వృత్తాకారంలో గొబ్బెమ్మలను 3, 5, 7, 9 క్రమంలో తయారుచేసి బంగారు, వెండి, రాగిపళ్ళెములో లేదా తమలపాకులో పెట్టి పసుపు, కుంకుమలతో, గుమ్మడిపువ్వులతో అలంకరిస్తారు.

మామిడి తోరణాలు గుమ్మానికి కడతారు. కన్యలు అందరూ ఆ గొబ్బిళ్ళ వాకిటిలో చేరి భూదేవికి పూజ చేస్తారు. భూగోళానికి ప్రతీకగా గొబ్బిళ్ళు పేర్చి పంటలతో, పూవులతో సస్యలక్ష్మిగా ఉన్న ఋతువును సూచించే విధంగా గుమ్మడి పూవును, బీరపూవును అలంకరిస్తారు. గుమ్మడికాయలో శ్రీరామతత్త్వము గోచరిస్తుంది. కనుక ఎర్ర గుమ్మడిని శ్రీరామునితో పోల్చి విశేషంగా గొబ్బిళ్ళను అలంకరిస్తారు.

సంక్రాంతి రోజున బలిచక్రవర్తికి కూష్మాండాన్ని దానం చెయ్యవలసినదిగా శాస్త్రం చెబుతోంది.

మన ఋషులు ఈ ప్రక్రియను లక్ష్మీ అనుగ్రహంగా భావించి మనకు ఈ సంప్రదాయాన్ని అందించారు. ఇదే తత్వాన్ని శ్రీసూక్తంలో 'నిత్య పుష్టాం కరిషిణీం' అని చెప్పబడింది. భావితరాలకు మన సంప్రదాయ సంపదను వారసత్వంగా అందిస్తున్నారు. పంట చేతికి వచ్చిన సందర్భములో కనుమ పండుగ నాడు అల్లుళ్ళు అత్తవారింట తిష్టవేస్తారని ఛలోక్తి.

వ్యవసాయ ప్రక్రియలో పశువులు ప్రధానం కనుక వాటిని అలంకరించి ఊరి పొలిమేరల చుట్టూ తిప్పటం జరుగుతుంది. ఈ విధంగా మూడురోజులు నూతన వస్త్రాలు ధరించి, యధాశక్తి పిండివంటలు భుజించి అత్యంత ఆనందంగా గడుపుకుని, సంవత్సరమంతా పండుగలా గడవాలని కోరుకుంటారు.

**-డా॥ దేవులపల్లి పద్మజ**


halcyon
IT Business Solutions + Social Responsibility
www.halcyonit.com
Geeta Viddam
Key
Cell: 614-296-2145
Email: geeta.viddam@gmail.com
www.myrealtorhomes.com
Your Experienced, Competent & Trusted Real-Estate Agent

# సంక్రాంతి సంబరాలు

















Best Compliments from
INDIAN CUISINE
BawarcHi
BIRYANIS
BAWARCHI BIRYANIS
INDIAN CUISINE
The food you love. The tradition we follow
★ Dine-in
★ Take out
★ Catering
★ Banquet Hall
★ Online Order
7400 Sawmill Road,
Coloumbus, OH, 43235
Phone : (614) 389-1930


Best Compliments
from Cloud9 Bar & Grill
TO ALL TACO Members and Families
Come and Visit Us!!
CLOUD9
BAR & GRILL
9721, SAWMILL RD, POWELL, OH-43065
* Food
* Pizzas
* Wings
* Drinks
* Cocktails
* Music
* Band
* DJ
PH : (614) 726-9950, CLOUD9BARNGRILL.COM,
FB@CLOUD9BARANDGRILL

# సంక్రాంతి సంబరాలు




































## SETTING UP WILLS & TRUSTS
## &
## COMPREHENSIVE FINANCIAL & WEALTH PLANNING WITH TAX EFFICIENT STRATEGIES
## FOR
## IT PROFESSIONALS & MEDICAL DOCTORS

**How our Indian Community can benefit from our services**

- **Educating and assisting Indian families ( U.S. Citizens, Green Card & H1 –B visa holders ) set up " WILLS & TRUSTS " to protect their Families & their Assets. Very high Probate Expenses & Taxes, if you don't have Trusts.**
- **Life Insurance Plans For Family's Financial Security & Protection with Tax Free Withdrawals for any purpose.**
- **College funding strategies for children – Tax Free ( Not 529 Plan ).**
- **Setting up Long Term Care Plans – Home Health Care & Nursing Home Care - Saving Your Retirement Assets, reducing dependence on children and providing peace of mind.**
- **Comprehensive Retirement Planning with Tax Free Strategies.**
- **Gifting Strategies to children: Setting up a right Financial Foundation for the children & help reduce overall taxes.**

**WEALTH STRATEGIES - *For Professionals, LLC.***

**Skylight Financial Group**
**5455 Rings Road, Suite 125**
**Dublin, Ohio 43017**
**Cell: (614) 638 - 3738**
**e – mail: sjatana@aol.com**



**SUBHASH C. JATANA, MBA**
**Financial Advisor**
**Financial Services Representative**
**Investment Advisor Representative**
**Registered Representative**

**WE DO NOT CHARGE FOR OUR FINANCIAL CONSULTING SERVICES**

# ఆంధ్రప్రశస్తి



**శ్రీరామమూర్తి యడ్లపల్లి**

మన ఆంధ్ర భాషకు వ్యాకరణం కూడా లేని తొలి రోజులలో, మనోహరమైన శిల్పం చెక్కే శిల్పి ఉలి అంచులలో ఓంకారం పలుకునట్లు మహాభారతం వ్రాసిన ఋషి వంటి నన్నయ భట్టుకు, ఆ పంచమవేదంలోని తెలుగు పదాల గొప్పతనంతో కూడిన ఆంధ్రుల ప్రశస్తికి మనమందరం రెండు చేతులతో నమస్కరించాలి.

ఆంధ్రులలో హాలుడనే రసిక కవిరాజు వన్నెచిన్నెలుగల అందమైన కవిత్వంలో తెలుగు ఆడపడుచులకు భావాలతో కూడిన 'గాథ సప్తశతిని' ఏడువందల కథలను సంకీలనం చేస్తాడు. ఇంత కంటే మనకు వేరు భాగ్యమేముంటుంది. మన ఆంధ్రుల పరాక్రమాన్ని, నాట్యాల మురిపాన్ని, కవితా సౌందర్యాని, కళాభిమానాన్ని, బుద్ధివైభవాన్ని, తలచుకొని ఎంతో పుణ్యం చేసుకోవటం వల్ల ఆంధ్రులమై పుట్టామని మనలో మనమే గర్వపడాలి.

పద్మంలో మకరందాన్ని పుక్కిటబట్టినట్లు పెన్నా నది నీరు, తిక్కన కవిత్వము తియ్యగా ఉంటాయి. భద్రాద్రి రాముడు పోతనకు అంతటి మధుర భక్తిని ప్రసాదించాడు. శ్రీనాథమహాకవి మనోహరమైన తన కవితలతో కర్ణాటక శైలిని (చెవికింపైన) ప్రయత్న పూర్వకంగా అలవర్చుకొన్నాడు. వీర వైష్ణవాన్ని మదించటానికి కృష్ణరాయను అతని పరాక్రమం ప్రేరేపించింది.

తామ్రవర్ణ నది నుండి చంద్రభాగా నది వరకు భక్తి రసమే ప్రవహించింది. త్రిలింగేశ్వరులదయకు పాత్రమైన మన ఆంధ్ర దేశమంటే ఎవరి హృదయమైనా మెత్తబడుతుంది. ఆనందించి తీరుతుంది.

నారాయణా తీర్థుల వారి తరంగాల మీద ఆసక్తితో బాలకృష్ణుడు తెలుగు నేలల్లో ఆటలాడాడు.

ధిం ధిం మ్మంటూ కాళీయుని పడగలమీద ఆడినదాని కంటే అందంగా ఆడాడు. పిరికితనం లేని తెలుగు వీరుల యుద్ధాలలో శత్రువులను చీల్చి చెండాడిరాగా, ఆ వీరుల పత్నులు తమ భర్తల పదునైన కదులుకున్న నెత్తురును తమ నుదుటి తిలకం దిద్దుకుంటారు. అట్టి వీరపత్నుల కందరికీ మనం నమస్కరించాలి. తెలుగువారి అందమయిన కథలు, మన తెలుగు కవితా మాధుర్యములు ఇంటింటా ప్రకాశించవలె. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసులు పుట్టిన మన పుణ్యభూమిలో వర్తమాన కాలంలో కూడా పండిత కవులు పుట్టే ఉన్నారు.

బంగారు పంట లిమ్మని గోదావరి, కృష్ణవేణి, తుంగభద్ర ఆదిగాగల నదీమ తల్లులను తలచుకొని మన ఆంధ్రులకు మేలుకొలుపును పాడుకుందాము. పైన వేదాద్రి నరసింహస్వామి విశాల వక్షస్థలం కలువపూల పరిమళం, ఏడుకొండల స్వామి వేంకటేశ్వరుని నిత్యభోగానికి వాడే పచ్చకర్పూరపు సువాసన, భ్రమరాంబా దేవికి కుంకుమార్చనలో పూలతో పూజచేయగా కలిగిన నెమలి కన్నుల శోభ, మంగళకరుడైన శ్రీకాళహస్తీశ్వరుని రూపురేఖల నిగనిగలు కవిత్వంగా, గానంగా, చిత్రలేఖనంగా, నాట్యంగా ప్రతి ఇంట్లో ప్రత్యక్షమైన మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రభాష నిత్యమూ అభ్యుదయమును పొందుగాక!


DevCare Solutions

**Work together and grow together**

- Cost effective onsite & offshore IT solutions
- 100% transparence in all aspects
- On time deliverable within your budget
- Custom mobile & web applications
- Excellent benefits
- Best services that you deserve

Contact:
DevCare Solutions
131 N High Street, Suite 640
Columbus-OH-43215

IT Solutions Provider
Phone: 614-221-2277

# PATEL BROTHERS

"Celebrating our Food... Our Culture"

STORE HOURS : 10:30 AM - 8:30 PM
7 DAYS A WEEK










Fresh Vegetables!
Comes more than 3X A Week









GROCERY, READY TO EAT, DALS,
FROZEN FOOD, FRESH SWEETS,
SNACKS, RICE, ATTA
+ PLENTY MORE!!

*We Accept Food Stamps!*

PATEL® BROTHERS

**6600 Sawmill Road, Dublin, OH 43235**
**(Next to Buckeye Corner & off of I-270)**
**T : 614-792-8484**

# అక్షరమాల పోటీలు




















Food Truck
and
On Site Catering

We do Catering
for all Occasions.

Banquet Hall for all
Private, Corporate
& Social events.




MaanaS
Pleasant Indian Cusine

DINE-IN • CATERING
BANQUET HALL • CARRY OUT

1335 Cameron Ave, Lewis Center, OH 43035
Tel: 614-4DINING (614-434-6464) @Maanascolumbus
Email: info@maanas.com www.maanas.com

Bring this to Maanas and get
10% Off
your order
This is valid till 12/30/2017 on Dine-in only.

Bring this to Maanas and get
10% Off
your order
This is valid till 01/14/2018 on Dine-in only.

# అక్షరమాల పోటీలు














## AKSHARAMALA TEAM







## TACO "SEVARATNA" AWARDS PRESENTATION





# Why Neumeric ?

*( We sell Technology to our Clients, not Candidates)*



At Neumeric, we realize your potential and understand you're an exceptional individual with endless possibilities – and that it's not just what you can do that's important, but also what you want to do. That's why we make sure to uncover your unique talents, interests and goals – and connect you to career opportunities that inspire you and your success. You'll get more out of work than you imagined possible.

For both seasoned professionals and new college grads, Neumeric is an outstanding opportunity for career advancement. We have consistently been highly recognized by our clients with the technical performance of our Employees.

## Our Technology Focus and Clients

Neumeric provides uninterrupted IT Infrastructure consulting services to ensure business continuity for our customers.

We manage the transition from today's unstructured scenario to tomorrow's streamlined environment by applying proven practices and methodologies and an enterprise management approach. Our solution simplifies infrastructure management by proactive management and monitoring system performance and availability across the entire environment, enabling resolving issues and preventing problems before they impact the end user's experience. Moving in step with the swift pace of technology and business, We provide end to end IT Infrastructure Management services.

## Analyst Training and Job Program



Our ' Analyst Training and Job Program ' is available to students from a wide variety of backgrounds and disciplines. We provide a rich training environment that combines formal learning, on-the-job case studies and regulatory exam training. The programs begin with an intensive, interdisciplinary 6 to 8 weeks training session that prepares associates with key industry and Technology fundamentals certifications.

## What we look for in candidates



- Ability to manage multiple projects simultaneously
- Professionalism and client management skills
- Strong technical, written and verbal communication skills
- Ability to work under pressure and adhere to tight deadlines
- Adaptable to work independently and as a member of a larger team

## Employee Benefits and Programs

**We offer competitive benefits package including:**

- Medical
- Insurance plans for life, disability, travel and personal liability
- Salary ranges from 55K to 70K / Year
- Employee Referral fee
- Free accommodation during training and placement
- Free H1B Sponsor
- Green Card Processing
- Free Food and Accommodation while in Training
- OJT (On Job Training) for qualified candidates
- OJS (On Job Support) for all employees at Client Site
- Pre-interview process assistance

# సువర్ణాక్షరమాల

మాతృదేవోభవ! సృష్టికి మూలం బ్రహ్మ. ఆ బ్రహ్మకు నిజరూపం అమ్మ. సృష్టికి ఆధారం శబ్దమ్. దానిని అర్ధవంతంగ మనకు పరిచయం చేసింది అమ్మ. అటువంటి స్వచ్ఛమైన, కమ్మనైన ప్రేమను రంగరించి మనతో మాట్లాడటానికి అమ్మ చేసిన మొట్టమొదటి ప్రయత్నమే మాతృభాషకు నాంది. అది మనం సంస్కృతికి పునాది. మరి మన మాతృభాష తెలుగు గొప్పదనమేమి? ఏ భాషలో లేని సాహితీ ప్రక్రియలు, కళా రూపాలు మన తెలుగుభాష సొంతం. ఇతర భాషలు కనీసం అందుకోవటానికి సాహసం కూడా చేయలేని సాహితీ ప్రక్రియలకు సౌలభ్యమునిచ్చిన భాష మన తెలుగు భాష. బానిస బ్రతుకులు పారద్రోలడానికి తుపాకీ గుండ్లకు గుండెను ఎదురొడ్డే ధైర్యాన్నిచ్చిన భాష. అస్థిత్వం నిలుపుకోవటానికి ప్రాణాలర్పించే సాహసం ఇచ్చిన భాష. కదలలేని జీవాల బాధను అర్థం చేసుకొనే కరుణ గల మనసునిచ్చిన భాష మన తెలుగుభాష. నిద్రాణ సమాజాన్ని తట్టిలేపిన భాష. భారత జాతి అంతా తలఎత్తి నమస్కరించు పౌరుషము ఇచ్చిన భాష. ఇటువంటి భాష లేని సంస్కృతి వర్ధిల్ల జాలదు, నాగరికత నిలవాలన్నా మన సంస్కృతి వర్ధిల్లాలన్నా మన మాతృభాషని, మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటువంటి మహోన్నత లక్ష్యంతో ఆ తల్లి కమ్మని పాలు త్రాగిన ఎందరో తల్లుల, మహానుభావుల నిస్వార్ధ, నిష్కల్మష ఆలోచనలు మరియు ప్రయత్నం నుంచి, అమెరికా గడ్డను కనుగొన్న నావికుని పేరును ఊరి పేరుగా గల కొలంబస్ నగరమున పుట్టి దిన దిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్న సాంస్కృతిక నావ మన ఈ 'సెంటల్ ఒహియో తెలుగు సంఘం" (TACO). అట్టి సంస్కృతి నిలపటానికి కావలసిన ఇంధనం ఇవ్వగల అనుబంధ విభాగము తెలుగువెలుగు జిలుగులమాల "అక్షరమాల".... సువర్ణాక్షరమాల.

మన సంస్కృతిలో భాగం పండుగలు. పండుగలంటే పదిమంది గుమిగూడి చేసుకొనే సంబరం. అందుకే మన ప్రగతికి, అక్షరమాలకి సుగంధ సుమాలను అందించే అక్షరమాల పోటీలు, గత ఎనిమిది సంవత్సరములుగా దిన దిన ప్రవర్ధమానమే ఎదుగుతూ ప్రస్తుతం నూట యాబది మంది పిల్లలు మరియు మరెందరో పెద్దలు వారి వారి తెలుగు భాషా అభిమానమును వ్యక్తీకరించుటకు వేదికగా నిలిచినది. ఇందు సందర్భమున ఈ సంవత్సరము అక్షరమాలలోని ముఖ్యాంశములు ప్రస్తావనీయము. పిల్లల సృజనాత్మకతను వెలికితీయుటకు పెద్ద పీట వేయటమైనది. పిల్లల యొక్క భాషా ఉచ్చారణకు ప్రాముఖ్యం ఇవ్వడం జరిగినది. గత వత్సరము వలే అక్షరమాల అనుబంధ పత్రములను వీలైనంత వరకు తెలుగులో మార్చుటకు ప్రయత్నం జరిగినది. సంప్రదింపులు తెలుగులో నెరపుటద్వారా పిల్లలకు పెద్దలు ఆదర్శ మవ్వాలన్న ఉద్దేశ్యము వ్యక్తీకరించడం జరిగినది. అదియును గాక ఈ సంవత్సరము ప్రత్యేకంగా కొలంబస్ నగరములో తెలుగు బోధిస్తున్న గురువులను సత్కరించుట జరిగినది.

## అక్షరమాల పోటీలు :

హేవిళంబి నామ సంవత్సరమునకై ఈ అక్షరమాల పండుగను తేది 26 మార్చిన హయత్ మిడిల్ స్కూల్ నందు జరుపుకొన్నాము. మొత్తం పిల్లల వ్రాత విభాగములో ఆరు స్థాయిలలో, కధల విభాగములో నాలుగు స్థాయిలలో పోటీలు జరిగినవి. పెద్దల విభాగములో వక్తృత్వము మరియు కవితల పోటీలు జరిగినవి. నూటయాభై మంది పాల్గొన్న ఈ పోటీలలో మొత్తంగా నలుబది మందికి హేవళంబి నామ ఉగాది నంబరములలో బహుమతులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమమునకు పెద్దలు శ్రీ పరినంది లక్ష్మీనరసింహం గారు వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఆ స్థానమునకు న్యాయం చేయటమే కాక అక్షరమాల ఆ స్థానమునకు వన్నె తెచ్చారు. అంతేకాక పలు భాషాభిలాషులు, కార్యక్రమ నిర్వాహకులుగా, న్యాయనిర్ణేతలుగా, స్వచ్ఛంద సేవకులుగా, దాతలుగా వారి వారి సమయమును వెచ్చించి ఇతోధికంగా సహాయమొనర్చి కార్యక్రమాలను జయప్రదం చేశారు. చక్కర కలసిన తీయని కమ్మని తోడు పెరుగు తెలుగుయని ఎలుగెత్తి చాటారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు

## గ్రంధాలయము

మంచి పుస్తకము మంచి మిత్రుని వంటిది. అటువంటి మిత్రులను మన తెలుగు వారికి పరిచయము చేయుటకు శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణములో సెప్టెంబరు 30వ తేదీన న ప్రారంభించబడినది. పుస్తకాభిలాషులందరును ఈ సదావకాశమును అందిపుచ్చుకొనెదరని మా ప్రగాఢ విశ్వాసము.

ఇట్లు : అక్షరమాల కమిటీ

**రాజశేఖర్ గొడవర్తి**

**శ్రీనివాస్ పోలిన**

**వేణు రావిపాటి**

# CAKE WALK

Indian Restaurant & Bakery

We Cater to all Events. We Offer Live Dosa and Live Chaat Counters. We Serve Eggless Cakes

Lunch Buffet
All Days
from 11:30 AM
to 3:00 PM



8627 Columbus Pike, Lewis Center, OH. Phone : (740)-879-3999
6642 Sawmill Road, Columbus, OH. Phone : (614)-726-9343

# టాకో సభ్యులు వివిధ సందర్భాలలో దిగిన ఛాయాచిత్రములు























# అక్షరమాల పోటీల విజేతలు

| | | |
|---|---|---|
| వ్రాత విభాగం - స్థాయి 1ఎ | మొదటి బహుమతి | సహస్ర దొడ్డపనేని |
| | ద్వితీయ బహుమతి | ప్రసీద కంచేటి |
| | తృతీయ బహుమతి | కేశవ కన్నెపల్లి |
| వ్రాత విభాగం - స్థాయి 1బి | మొదటి బహుమతి | శ్రేయస్ మాపులేటి |
| | ద్వితీయ బహుమతి | రిషిత్ టితిన |
| | తృతీయ బహుమతి | అన్నుల అగొల్ల |
| వ్రాత విభాగం - స్థాయి 2ఎ | మొదటి బహుమతి | అశ్రీతశ్రీ రామశెట్టి |
| | ద్వితీయ బహుమతి | శ్రీకర సాయికృష్ణ పైడిమర్రి |
| | తృతీయ బహుమతి | సాయివీర్ ఉల్లిగడ్డ |
| వ్రాత విభాగం - స్థాయి 2బి | మొదటి బహుమతి | శ్రీపాల్ గొడవర్తి |
| | ద్వితీయ బహుమతి | కీర్తన్ ముద్దన |
| | తృతీయ బహుమతి | శ్రీయ పలుస |
| వ్రాత విభాగం - స్థాయి 3 | మొదటి బహుమతి | మీనాక్షి కప్పగంతుల |
| | ద్వితీయ బహుమతి | శ్రీనాథ్ కూనపులి |
| | తృతీయ బహుమతి | గీతిక బడిగ |
| వ్రాత విభాగం - స్థాయి 4 | మొదటి బహుమతి | సంజన యామిని |
| | ద్వితీయ బహుమతి | కావణి కొనకళ్ల |
| | తృతీయ బహుమతి | తుపార తలశిల |
| వ్రాత విభాగం - స్థాయి 5 | మొదటి బహుమతి | వంశీ చెరువు |
| | ద్వితీయ బహుమతి | మేఘన నందిగాం |
| | తృతీయ బహుమతి | శ్యాం సాయి టేతిన |
| కథల విభాగం - స్థాయి 1 | మొదటి బహుమతి | కేశవ్ కన్నెపల్లి |
| | ద్వితీయ బహుమతి | మైత్రేయి ప్రత్తిపాటి |
| | తృతీయ బహుమతి | చరణ్ కార్తీక్ గూడె |
| కథల విభాగం - స్థాయి 2 | మొదటి బహుమతి | దీప్తిశ్రీ పరుచూరి |
| | ద్వితీయ బహుమతి | శ్రీప్రణితి పైడిమర్రి |
| | తృతీయ బహుమతి | సాత్విక్ తేజసి పోచిరాజు |
| కథల విభాగం - స్థాయి 3 | మొదటి బహుమతి | శ్రీనాథ్ కూనపులి |
| | ద్వితీయ బహుమతి | విశ్వతేజ కరణం |
| | తృతీయ బహుమతి | మీనాక్షి కప్పగంతుల |
| కథల విభాగం - స్థాయి 4 | మొదటి బహుమతి | శ్రీకృతి గొడవర్తి |
| | ద్వితీయ బహుమతి | జతిన్ చౌదరి చలసాని |
| | తృతీయ బహుమతి | కావణి కొనకళ్ల |
| వక్తృత్వము స్త్రీల విభాగము | మొదటి బహుమతి | శ్రీలలిత గొడవర్తి |
| | ద్వితీయ బహుమతి | పూర్ణిమ తుమ్మల |
| వక్తృత్వము పురుషుల విభాగము | మొదటి బహుమతి | విష్ణుమూర్తి నందిమల్ల |
| | ద్వితీయ బహుమతి | ప్రవీణ్ అంకం |
| వక్తృత్వము పురుషుల విభాగము | ప్రోత్సాహక బహుమతి | జతిన్‌చౌదరి చలసాని |
| కవితా విభాగము | మొదటి బహుమతి | శ్రీలలిత గొడవర్తి |
| | ద్వితీయ బహుమతి | గాయత్రీ కప్పగంతుల |
| | తృతీయ బహుమతి | శ్రీనివాస్ కొంపల్లి |

# సాహిత్య గోష్ఠి

సత్సాంగత్యము లేనిదే మనసు వికసించజాలదు. వాదము లేనిదే విజ్ఞతరాదు. అట్టి సాంగత్య, విజ్ఞతల కలబోత ఈ వత్సరము మన అక్షరమాల ప్రయోగించిన 'సాహిత్యగోష్ఠి' ఈ కార్యక్రమము శ్రీ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణములో సెప్టెంబరు2వ తేదీన జరిగినది.

పెద్దలు శ్రీ ఎడ్లపల్లి రామమూర్తిగారు, దాసరి అమరేంద్ర గారు, భరద్వాజ వెలమకన్ని గారు, మాధవ మాచవరం గారు మరియు పారినంది లక్ష్మీ నరసింహం గారు సభాధ్యక్షత వహించారు.

విచ్చేసి ఆహూతులను, తమ వాక్పటిమతో, విషయ పరిజ్ఞనముతో మిక్కిలి అలరించిరి. వారి సాంగత్యము లభించిన వారి అదృష్టమేమని కొనియాడగలము?














# FBAR and Offshore Voluntary Disclosure Initiative with no filing deadline yet

Foreign Bank Account Reporting or FBAR requirements make it mandatory for a taxpayer to make appropriate disclosure in Treasury Department Form, 114 by April 15th of the following year if he or she has one or more bank accounts in a foreign country with a balance of more than $10,000 any time during a year. The penalty for not making the disclosure can be as much as $10,000 per violation per year and can go up to 50% of the bank balance.

In addition to facing the risk of criminal prosecution and higher penalties up to 50% in many cases, the taxpayer may not be able to remit the unreported funds back in USA, say in 5-10-20 years from now. So it is highly suggested that taxpayers should make sure that they were not subject to FBAR requirements in the past and if they were, then they should consider taking advantage of an amnesty program, that is, Offshore Voluntary Disclosure Initiative. Offshore Voluntary Disclosure Initiative has been introduced to help such taxpayers (who have not complied with FBAR requirements) comply with FBAR requirements and reduce the penalties to 12.5% or 27.5%. The penalty will be just 5% for a taxpayer who is eligible for Streamlined OVDI. Taxpayers need to assess their situation and decide OVDI applicability and if they should take advantage of it with just 5% penalty. Streamlined OVDI procedures include filing prior years amended tax returns and delinquent FBARs.

In addition to the FBAR filing, Taxpayers with specified foreign financial assets that exceed certain thresholds must report those assets to the IRS on Form 8938, Statement of Specified Foreign Financial Assets. The new Form 8938 filing requirement does not replace or otherwise affect a taxpayers requirement to file FBAR. This Form is part of the Tax return and accordingly must be filed by the due date of Individual tax return in Form 1040.

If you are required to file Form 8938 but do not file a complete and correct Form 8938 by the due date (including extensions), you may be subject to a penalty of $10,000.

IRS has introduced new procedures beginning year 2012 to apply for Individual Tax Identification Number (ITIN), thus making it much more difficult for immigrants to obtain ITIN for the dependents, e.g., HIB visa holder applying ITIN for dependents. Under new rules, passport copies have to be certified by Indian Consulate in USA, passport issuing authority in India or IRS designated local offices instead of a Notary under old procedures. Just imagine that taxpayers now need to send original passport to Indian Consulate or visit IRS office to get certified copies of passport which will involve time, cost and unnecessary stress. ITIN has to be reapplied every 5 years or earlier in few cases.

Whether this is FBAR or ITIN, it seems immigrants are becoming subject to severe tax compliance rules.

This article was contributed by **Manoj Gupta, CPA**. Readers can contact Manoj at 614-344-4246 or MG@Gupta-CPA.com. A copy of this article can be downloaded from **www.Gupta-CPA.com**. Office address is Gupta & Associates, CPA, LLC, 555 Metro Place North, Suite 100, Dublin, OH 43017.


Did you prepare your tax return by yourself? Get your tax return reviewed by us for FREE.

Are you subject to Foreign Bank Account Reporting Requirements? OVDI program has reopened.

Visit our website to access a wealth of free information relevant to immigrant community.

Contact us to find out if S-Corp. is a better option than LLC.

TAXES BY CPA

MANOJ GUPTA, CPA

TAX PREPARATION
ACCOUNTING SERVICES
PAYROLL SERVICES
FOREIGN BANK ACCOUNTS REPORTING
CERTIFIED QUICKBOOKS PROADVISOR
AUDIT
FINANCIAL STATEMENT PREPARATION
FORMATION? LLC, CORP., PARTNERSHIP
BUYING AND SELLING A BUSINESS
SALES TAX SERVICES
COMMERCIAL LOAN DOCS PREPARATION



Manoj Gupta, CPA
Gupta & Associates, CPA, LLC
555 Metro Place North, Suite 100
Dublin, OH 43017
Ph: 614-344-4246 Fax: 866-541-5372
Email:MG@Gupta-CPA.com
www.Gupta-CPA.com

# డాక్టర్. సి.నా.రె.

- నరహరి కంఠమనేని



డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డి గారు

సి.నా.రె. గా ప్రసిద్ధి చెందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి (జూలై 29, 1931 – జూన్ 12, 2017) ప్రముఖ తెలుగుకవి, సాహితీవేత్త, తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకుగాను ఆయనకు 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా కూడా నియమితులయ్యారు. తెలుగు చలన చిత్ర రంగములో ఆయన రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

## బాల్యం – విద్యాభ్యాసం

సి.నారాయణరెడ్డి 1931, జూలై 29న కరీంనగర్ జిల్లాలోని మారమూల గ్రామము హనుమాజీపేటలో జన్మించారు. తండ్రి మల్లారెడ్డి రైతు, తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణరెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో ప్రాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించారు. హైదరాబాదులోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ మరియు డాక్టరేటు డిగ్రీ పొందారు.

## కుటుంబం

భార్య పేరు సుశీల. నలుగురు కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి. భార్య మరణానంతరం ఆమె పేరు మీద ఔత్సాహిక మహిళా సాహితీకారులకు ఏటా అవార్డులు అందిస్తున్నారు సినారె.

## ఉద్యోగం – రచనా ప్రస్థానం

ఉదార స్వభావంతో స్వచ్ఛంద సేవకులు అందించిన అనన్యసామాన్యమైన సేవకు ఈ కార్యక్రమ ఘన విజయమే నిదర్శనము. మాతృభూమి ఆహారశాలకు సహకరించి ఈకార్యక్రమ ఘన విజయానికి తోడ్పడిన స్వచ్ఛంద సేవకులకు **మా ప్రత్యేక కృతజ్ఞతలు**




## దాతలు మరియు స్వచ్ఛంద సేవకులు


- Jhansi Talasila
- Vasantha Tumu
- Lakshmi Talasila
- Suchitra Suraparaju
- Sumantha Ishwerya
- Susheela Bommana
- Lavanya Sadineni
- Pavithra Rammoorthy
- Vineela Devireddy
- Vasanthi Gandham
- Jayasree Yaramsetty
- Sandya Kanaka
- Latha Sadineni
- Priya's kitchen
- Jayasree Polina
- Radhika Manne
- Aparna Sadineni
- Rama Pratipati
- Asha Paruchuri
- Suhasini
- Hanuman Kanaparthi
- Chandra Veeral
- Ramesh Pavollu
- Harsha Kopuri
- Anitha Edpuganti
- Jagadish Prabhala
- Sarita Ravipati
- Venu Battula
- Maanas restaurant
- Bawarchi
- Satya Kolli
- Saritha Nandimala
- Jyothi Phudota








Ratanpur Tarana Dance School
A Legacy of Dance
Director :
SHAMI SRIVASTAVA
614-323-9483

Congratulation to
TACO
on its 33 years celebrations
Venkata Chowdary
&
Neelima Nekkanti

FARMERS
INSURANCE
CHANDRA INSURANCE AGENCY
7239 Sawmill Road, Suite 205 • Dublin, OH 43016
SURESH CHANDRA
Insurance Agent
schandra@farmersagent.com
(614) 923-1100
JAGAT NAYAR
Insurance Consultant
jagat.schandra@farmersagency.com
(614) 204-5973
HER
Realtors
SURESH CHANDRA
REALTOR
(614) 408-8090 • c (614) 327-6050
5725 Perimeter Drive • Dublin, OH 43017
suresh.chandra@herrealtors.com




Indigo Travels LLC
We specialize in fares to and from USA to India!
Contact: Swati Khosla
614-807-2440
flywithindigo@gmail.com
www.flywithindigo.com

# మా రామబ్రహ్మం

– కొసరాజు రాఘవయ్య చౌదరి


1920 సంవత్సరం అనుకుంటాను. విజయవాడలో పెద్ద లాయరు కోవెలమూడి గోపాలకృష్ణయ్య ఎమ్.ఎల్.సి. (చిత్ర నిర్మాత కోవెలమూడి భాస్కరరావుగారి తండ్రి) వుండేవారు. ఆయన కుమార్తె పెండ్లికి అంటే జ్యోతి ఫిలిం డిస్ట్రిబ్యూటరు కంచర్ల నారాయణరావుగారి తల్లి పెండ్లికి నన్ను నా జంటకవి కుర్రా వెంకట సుబ్బారావును, మా అప్పికట్లలోనే యింకొక కవి ఇనగంటి పున్నయ్యగారిని రమ్మని కబురందింది.

అప్పుడు నేను చాలా చిన్నవాణ్ణి. బాలకవి అని పిలిచే వాళ్ళు. అప్పటికే నేను అవధానాలు చేస్తూవున్నా. యిప్పుడు కూడా అలాగే పిలుస్తారు కొందరు.

మేం ముగ్గురం బయలుదేరి బెజవాడ స్టేషన్లో దిగాం. అక్కడ ఆ పెండ్లికే ప్రయాణమై వస్తున్న స్వర్గీయ నూతక్కి రామశేషయ్య గారు (మాజీ ఒరిస్సా మంత్రి) మమ్మల్ని ఆదరంగా పలకరించారు. అప్పుడే ఆయన బి.ఎ. పాసయ్యాడు. అందరం రైలెక్కి ఉప్పులూరు స్టేషన్లో దిగి, రామశేషయ్యగారి బావగారింట్లో మకాంవేశాం.

ఒక గంటసేపటికి బర్రున ఒక గుర్రబ్బండి వచ్చి వాకిట్లో ఆగింది. ఆ బండిలోనుండి గుమ్మటంలాగా వున్న మంచి చలాకీగల కుర్రవాడు గబాలున దిగాడు. గుమ్మంలో అడుగు పెట్టిందే తరువాయి కవులు వచ్చారట, వారిని గోపాలకృష్ణయ్య గారు తీసుకురమ్మన్నారన్నాడు. రామశేషయ్యగారు బాబూ, కొంచెం ఆగమని కాఫీ ఫలహారాలు యిప్పించి, ఆ గుర్రబ్బండిలో మమ్మ కోలవెన్ను పంపారు.

అప్పుడు రామబ్రహ్మం బందరులో చదువుతున్నాడు. దోవ




పొడుగునా హుషారైన కబుర్లు చెబుతూ మాతో కలసిపొయ్యాడు. ఆయన వాలకంజూచి మంచి చాకులాగున్నాడు, ముందు ముందీయనకు మంచి భవిష్యత్తు వుంటుందని అనుకున్నాం. కోలవెనున్న చేరుకున్నాం. రామబ్రహ్మంగారు అతిథేయ బృందానికి నాయకత్వం వహించి, ఎక్కడ జూచినా తానై మర్యాదకు లోటు రానీయకుండా వ్యవహరించాడు.

ఆ పెండ్లిలోనే పొట్లూరు వీరరాఘవయ్యగారు గురువుగారగు అశ్వధాటి రామమూర్తిగారి వద్దనుండి వచ్చి, తొలి మృదంగ వాద్య ప్రదర్శనం చేశాడు.

అక్కడ రామబ్రహ్మంగారికి సన్నిహితత్వం ఏర్పడ్డది. ఇది నా మొదటి పరిచయం. ఇక అప్పట్నుంచీ ఎన్నో సభల్లో కలుస్తూ వుండేవాళ్ళం. తర్వాత నేను పాములపాటి వెంకటకృష్ణయ్యగారి రైతు పత్రికలో వుండేవాణ్ణి.

ఆయన బెజవాడలో ఫ్రెండ్స్ అండ్ కో అనే పేరుతో స్టేషనరీ షాపు పెట్టాడు. ఆ షాపు దర్బారులాగా వుండేది. తెచ్చే కాఫీలకు, ఇచ్చే కాఫీలకు విరామంలేదు. కవులకు, గాయకులకూ అది కేంద్రస్థానం.

చివరికి ఏం జరిగింది. ఫ్రెండ్సు అండ్ కోను ఫ్రెండ్స్ బాగా మేశారు. రామబ్రహ్మంగారు పెద్ద దెబ్బతిన్నారు. విపరీతమైన అప్పులు, తీర్చే దారి కనబడక ఉన్న సరుకంతా అమ్మేసి, అప్పులకు కట్టి స్టోరును మూశారు.

## కుప్పుస్వామిగారితో పరిచయం

ఇలా వుండగా 1928 సంవత్సరములో గుంటూరు జిల్లా బోర్డు ప్రెసిడెంటు ఎన్నిక జరిగింది. పి.సి.యన్. ఎతిరాజులు నాయుడు గారి వర్గానికి, కుప్పుస్వామి చేనదరి వర్గానికి తీవ్రమైన పోటీ జరిగింది. కుప్పుస్వామి చౌదరిగారంటే జాగర్లమూడి చంద్ర మౌళిగారి తండ్రి, చివరకు కుప్పుస్వామిగారు గెలిచారు. ఆ ఎన్నికలో ఎత్తుకు పైఎత్తులతో పోటీలు జరిగాయి. గుంటూరు తాలూకా బోర్డునుండి కొందరు సభ్యులు జిల్లా బోర్డుకు ఎన్నిక కావలసి రావడంవల్ల అది ఒక రణరంగంగా మారింది. ఆ సంరంభంలో నేను బుర్రకథలూ, ఎలెక్షన్ పాటలూ వ్రాసి, ఉత్సాహపరుస్తూ ఉండేవాణ్ణి. అప్పటికి ఎలక్షన్లలో బుర్రకథల

ద్వారా ప్రబోధం చేసేవాళ్ళల్లో మొదటివాణ్ణి నేనేననుకుంటాను.

ఆ సందర్భంలో రామబ్రహ్మంగారు కూడా వచ్చి కుప్పుస్వామి గారిని తరచూ కలుస్తూవుండేవారు.

ఇక్కడ కుప్పుస్వామిగారిని గురించి కొంత చెప్పాల్సొస్తుంది. ఆయన కవితాప్రియుడు, అనేక మంది కొమ్ములు దిరిగిన కవి పండితులకు ఆత్మీయుడు. జాషువా, తుమ్మల సీతారామమూర్తి, ఏటుకూరు ఇలాంటి ఉద్దండులనెందరినో పండితులుగా నియమించిన రసజ్ఞుడుయ

ఆయన జస్టీసు పక్షనాయకుడైనా కాంగ్రెసు నాయకులకు అంతరంగికుడు. తెనాలి తాలూకాలో శరణు రామస్వామిచౌదరి, అంచా శివయ్య, చింతమనేని భావయ్య, కన్నెగంటి సూర్యనారాయణ వీరంతా కుప్పుస్వామిగారికి సన్నిహితులు.

గుంటూరులో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, గొల్లపూడి సీతారామశాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, డాక్టరు చలపతిరావు వీరంతా ఆయన ప్రియమిత్రులు.

ఆయన యిల్లు ఒక దర్బారులాగా వుండేది. సాయంకాలానికి ఏ కవిరాజు రామస్వామి చౌదరిగారో, ఏ ఉన్నవ లక్ష్మీనారాయణ గారో, శివశంకరశాస్త్రిగారో సాహిత్యాన్ని గురించి సంభాషిస్తూ ఉండేవారు.

కవిరాజుగారంటే ఆయనకు ఎంతో యిష్టం. రెండుసార్లు సెనేటుకు పోటీచేయించి, తీవ్రమైన పోటీలో గెలిపించాడు. సూతపురాణ ప్రకటనకు కారణభూతుడు ఆయనే. కుప్పుస్వామి శతకం ఆయన గురించే.

ఆ కుప్పుస్వామిగారింట్లో నేను పర్మెనెంటు గెస్టును.

ఒకసారి నేనూ కుప్పుస్వామిగారూ బెజవాడ వెళ్ళాం. రామబ్రహ్మంగారు వచ్చారు. అప్పటికి రామబ్రహ్మంగారి పరిస్థితి విన్నారు ఆయన. విని, "ఏంరా బాబూ రామబ్రహ్మం! ఏమిటి నీ పరిస్థితి. ఏం చేస్తున్నావు?" ఏం చెయ్యదలచావు? అని అడిగాడు.


రామబ్రహ్మంగారి కళ్ళవెంట గిర్రున నీళ్ళు తరిగాయి, తలవంచాడు.

కుప్పుస్వామిగారాదృశ్యానికి చలించిపోయి, లేచి వీపుతట్టి, "పిచ్చివాడా! అధైర్యపడకు. నేనున్నాను. నా కుటుంబంలో ఒకడిగా నిన్ను చూసుకుంటాను" అని ధైర్యంచెప్పి, ఓదార్చాడు.

వారం తిరక్కముందే నన్ను బెజవాడ పంపి, రామబ్రహ్మం గారిని పిలిపించాడు. మేం ముగ్గురమే ఉన్నాం.

"నాయనా, రామబ్రహ్మం – నీకు ఒక మాట చెబుతాను. బెజవాడలో వుండి, నీవు చేసేదేమీ లేదుగదా? పూవులమ్మినచోట కట్టెలమ్మినట్లుంటుంది. కాబట్టి నీవు వెంటనే నీ భార్యను తీసుకొని చీరాలకు వచ్చేసెయ్. స్టేషను వద్ద మా మేడ వుంది. అందులో మీరుండండి. మీకు కావలసిన సంబారమంతా కారంచేడు మా యింటి వద్దనుండి పంపే ఏర్పాటు చేస్తాను. తర్వాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం"మన్నాడు. నేను గూడ ఈ ప్రోజలు చాలా బాగుందని వంతపాడా.

వారంరోజుల్లో ఆయన భార్యతో వచ్చి, చీరాల మేడలో దిగాడు. ఇక్కడ ఆయన భార్య గురించి ఒక మాట చెప్పాలి. రామబ్రహ్మంగారు చెప్పింది ఆమెకు వేదం. ఆయన ఎంతమంది అతిథుల్ని వెంటబెట్టుకువచ్చినా విసుగుపడని దొడ్డయిల్లాలు. ఆయన కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలో ఆమెకు ఆమే సాటి.



జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి

కుప్పుస్వామిగారు ఒకనాడు రేపల్లె క్యాంపుకు వెళ్ళాడు. అక్కడ ఆయనకు గొప్ప సన్మానం జరిగింది. ఆ సభలో ఒక వంక కర్ర అబ్బాయి వచ్చి, పద్యాలు చదివాడు. అతని సాహిత్యం చాలా బాగుందని తోచింది కుప్పుస్వామిగారికి. ఆయన ఎవరోకాదు, సినిమా రంగంలో పేరుబడ్డ సీనియర్ సముద్రాల రాఘవాచార్యులు. తర్వాత పదిరోజులకు సముద్రాల వచ్చి, గుంటూరులో కుప్పుస్వామిగారిని దర్శించి, తన పరిస్థితులు చెప్పుకొని తనకేదైనా సహాయం చెయ్యమని అడిగాడు. అంతకు ముందే రామబ్రహ్మంగారికి, సముద్రాలకు బెజవాడలో మంచి స్నేహం. అప్పుడు కుప్పుస్వామిగారు కొంచెం యోచించి– "సముద్రాలా! నీకు ఉభయ భాషాప్రవీణ వంటి డిగ్రీ ఏదైనా ఉంటే ఏ హైస్కూల్లో అయినా పండితుడిగా వేసేవాణ్ణి. అలాంటి వీలు లేదుగదా! నేనొక ప్రోజలు చెబుతాను. మా అబ్బాయి చంద్రమౌళి బెంగుళూరు యూరపియను స్కూలు నుంచి వచ్చి, ఎ.సి. కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేరాడు. నీవు తెలుగులో తర్ఫీదు ఇయ్యి. అవతల చూచుకుందాం" అన్నాడు. అందుకు

సిద్ధమని సముద్రాల వచ్చి, గుంటూరులో కుప్పుస్వామిచౌదరి గారి లాడ్జిలో వుంటూ, చంద్రమౌళిగారికి తెలుగు చెప్పడం మొదలుపెట్టాడు. రామబ్రహ్మంగారు చీరాల నుండి వచ్చినప్పుడల్లా సముద్రాలను కలుసుకోవడం జరుగుతూ వుండేది.

ఇప్పుడు రామబ్రహ్మం, సముద్రాల గార్లను యిద్దరినీ ఎలా ఆదుకోవడం అనే సమస్య కలిగింది కుప్పుస్వామి గారికి.

*ఇంతలో జస్టిసు పక్షనాయకుడుగా కుప్పుస్వామిగారికి మిత్రుడైన బొల్లిని మునిస్వామినాయుడుగారు ఎన్నికై మద్రాసు రాష్ట్రానికి ప్రధానమంత్రైనాడు. కుప్పుస్వామిగారు శాసనసభ్యు డైనందున తరచూ మద్రాసుకు వెళ్ళుతూ వుండేవారు. రామబ్రహ్మం గారిని గూడ వెంటబెట్టుకొని పోతూ నాయుడు గారికి పరిచయం చేశాడు.*

ఒకనాడు గుంటూరులో కవిరాజు రామస్వామి చౌదరిగారూ, రామబ్రహ్మంగారూ, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారూ, చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసిన ఆంధ్రుల చరిత్రను గురించి చర్చిస్తూ వున్నారు. మధ్యలో కుప్పుస్వామిగారికొక ఆలోచన తట్టింది. కట్టమంచి రామలింగారెడ్డిగారు రెడ్ల చరిత్రను శోధింప చేస్తున్నారట. అదైనా ఆంధ్రుల సమగ్ర చరిత్రకు ఉపయోగ పడేదేకదా! మనం కమ్మచరిత్ర పరిశోధన ఎందుకు జరపగూడదు? అందుకయ్యే ఖర్చంతా నేను పెట్టుకుంటాను. ఇందుకు మీరేమంటారని ప్రశ్నించాడు. ఓ చాలా బాగుందని అందరూ అన్నారు.

ఈ పరిశోధన జరగాలంటే మద్రాసు ఓరియంటల్ లైబ్రరీలో జరగాలి. పాత రికార్డులన్నీ గాలించాలి. అందుకు ఎవరు వెళ్ళడం అని సమస్య వచ్చింది.

ఆయన ఏమన్నాడంటే "బాబూ రామబ్రహ్మం, నీవూ సముద్రాల ముందు బయలుదేరండి. రామస్వామి అప్పుడప్పుడూ వస్తూ ఉంటాడు. మీరు వుండటానికి భోజన వసతులు నేను ఏర్పాటు చేస్తా"నని ప్రక్కనే వున్న నన్ను పిలిచి, "ఏం రాఘవయ్యా! నీవు వెంటనే నీ భార్యను తీసుకొని మద్రాసుకు ప్రయాణంకట్టు. అక్కడ ఒక యిల్లు తీసుకో. నీవూ, రామబ్రహ్మం, రామస్వామి, సముద్రాల ఈ కార్యక్రమం సాగించండి. నీవు జాబులు వ్రాయి. నేను డబ్బు పంపుతూ వుంటా"నని చెప్పాడు.

సరేనని నేను మద్రాసువెళ్ళి ట్రిప్లికేను బెల్సు రోడ్డులో 2వ నెంబరు యిల్లు అద్దెకు తీసుకొన్నాడు. అందరం మకాం వేశాం. మా పరిశోధన జరుగుతూవుంది.

ఆ రోజుల్లో నేనూ, రామబ్రహ్మంగారూ ఎక్కువగా మునిస్వామి నాయుడుగారి వద్దకు వెళ్ళుతూవుండేవాళ్ళం. నేను నాయుడుగారి ప్రోత్సాహంవల్లనే తిరుత్తని జమీన్ రైతు సంఘం తరఫున 'కడగండ్లు' అను గీతాలు వ్రాసి ప్రచారం చేసి వస్తూవుండేవాణ్ణి.

రామబ్రహ్మంగారు ఎంత ఉత్సాహవంతుడో అంతే ఉద్రేకి. కోపం వచ్చినా, సంతోషం వచ్చినా ఆపుకోలేడు. పసిపిల్లల మనస్తత్వం.

కృష్ణాజిల్లా బోర్డు వ్యవహారాల్లో నాయుడుగారు మీర్జాపురం రాజాకు ఒక సందర్భంలో అనుకూలం చేశాడు. అందుకు రామబ్రహ్మంగారికి కోపం వచ్చింది. వెంటనే మునిస్వామి నాయుడు గారి పరిపాలనను విమర్శిస్తూ ఒక చిన్న వ్యాసం వ్రాసి, ఆంధ్రపత్రికకు పంపాడు. ఆంధ్రపత్రిక సహాయ సంపాదకుడుగా వున్న కొడాలి శివరామకృష్ణరావు గారు మునిస్వామి నాయుడుగారికి ముఖ్యుడు. ఆ వ్యాసాన్ని ఆయన నాయుడుగారికి ఇచ్చాడు.

నాయుడుగారు నన్ను పిలిచి ఆ వ్యాసం చూపించి రామ బ్రహ్మంతో మాట్లాడి, యింటికి తీసుకురమ్మన్నాడు. సరేనని నేనా బాధ్యత వహించి, రామబ్రహ్మంగారికి నచ్చజెప్పి ఆయన్ను నాయుడుగారివద్దకు తీసుకుపోయాను. ఒక అరగంటలో ఆ వ్యాసాన్ని ఉపసంహరించడం జరిగింది.

అప్పట్నుంచి మళ్ళీ రామబ్రహ్మంగారికి నాయుడుగారికి రాకపోకలు జరుగుతూ వుండేవి. సమదర్శిని పత్రికకు రామబ్రహ్మం సంపాదకత్వం వహించడం. బొబ్బిలి రాజాకు మునిస్వామి నాయుడుగారికి తంజావూరులో జరిగిన సంఘర్షణకు పిమ్మట రామబ్రహ్మంగారు ఆ సంపాదకత్వానికి రాజీనామా యివ్వడం అది ఒక చరిత్ర.

వేలు పిక్చరు దాసుగారు తెలుగు సినిమాలు తియ్యడం ప్రారంభించాడు. రామబ్రహ్మంగారితో ప్రతిరోజూ కలుసుకొని చర్చిస్తూ వుండడం యీ విధంగా జరుగుతుంది. దాసుగారికి రామబ్రహ్మం ముఖ్య సలహాదారుడైనాడు.

ఇంతలో సరస్వతీటాకీసు పారేపల్లి శేషయ్యగారు 'ద్రౌపదీ మానసంరక్షణం', 'వస్త్రాపహరణం' ముందు నిలవలేకపోయింది. రామబ్రహ్మంగారికి గొప్ప అనుభవం వచ్చింది. ఆయన దృష్టి సినిమా రంగం వంక తిరిగింది. సముద్రాల గూడా ఆయన అడుగుజాడల్లో పోతూవచ్చాడు. చల్లపల్లి రాజాగారికీ, మీర్జాపురం జమీందారుగారికి జిల్లా బోర్డు ఎన్నికల్లో పోటీ జరిగింది. కొండపల్లి ఫిర్కాలో గంగాధరరావు నాయుడుగారితో చల్లపల్లి రాజా ఎదుర్కొని

జయించారు. ఆ ఎన్నికల్లో కుప్పుస్వామిగారు తిష్ఠవేసి ఎలక్షన్ రంగం నడిపించాడు. అప్పుడే చల్లపల్లి రాజాగారు రామబ్రహ్మంగారి చేత 'ప్రజామిత్ర' పత్రిక పెట్టించారు. రాజాగారు ప్రెసిడెంటయ్యాడు.

కుప్పుస్వామిగారికి మరో ఆలోచన కలిగింది. రామబ్రహ్మంగారిని ఎలాగైనా మద్రాసులో ఉంచే ఏర్పాటు చేయాలని, చల్లపల్లి రాజాగారికి నచ్చచెప్పి 'ప్రజామిత్ర'ను మద్రాసుకు మార్పించాడు. రామబ్రహ్మంగారికి దాన్ని అప్పగించారు. సముద్రాలగూడా ప్రజామిత్రలో ప్రవేశించాడు.

ఆచారప్పన్ వీధిలో బి.యన్.కె. ప్రెస్‌లో ఆ పత్రిక అచ్చవుతూ వుండేది. అది బి.యన్. రెడ్డిగారి సొంత ప్రెస్సు.

రామబ్రహ్మంగారిది భారీ చెయ్యి. ఏ పరిస్థితుల్లో గూడా దర్జాకు లోటు రాకూడదు. డబ్బు చేతిలో చాలినంత లేకపోయినా సరే, ట్రాంగాని, బస్సుగాని ఎక్కి పొయ్యేవాడు కాదు. ఎంత దూరమైనా టాక్సీలో తిరగాల్సిందే. 'ప్రజామిత్ర' ఆఫీసుకు వచ్చేవాడు. ఏమైనా చందాలు వచ్చినవా అని అడిగేవాడు. అవి తీసుకుని టాక్సీలో వెళ్ళేవాడు.

ఇలా వుంటూ సారథి ఫిలింస్ స్థాపించాడు. డైరెక్టర్ల బోర్డు ఛైర్మన్ చల్లపల్లి రాజాగారు. డైరెక్టర్లుగా తుమ్మల సీతారామబ్రహ్మం, లింగ సత్యనారాయణ వగైరా వుండేవారు. తాను మేనేజింగు డైరెక్టర్.

## మాలపిల్ల

తాను సహజంగా అభ్యుదయ భావాలుగలవాడు. నిత్య ఖద్దరుధారి, బట్టతల, చారెడు కళ్ళు, పేటంచు ఖద్దరు కండువా వేసుకొని వస్తుంటే సముద్రంలో ఓడ కదిలి వస్తున్నట్టుండేది.

మొదట్నుంచీ కాంగ్రెసు మనస్తత్వం ఎక్కువ. తెనాలిలో సత్యాగ్రహ శిబిరం నడిపినవారిలో ఈయనగూడ ముఖ్యుడు. "వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వరో తెల్పురి" అన్న జాతీయ గీతం కవిరాజుగారి కలం నుండి అప్పుడు వెలువడ్డదే.

తనకు ఫిలిం ఫీల్డులో బాగా అనుభవం ఉన్నది. సారథి తరఫున కాంగ్రెసు భావాలకు అనుగుణంగా 'మాలపిల్ల' అను విప్లవాత్మక చిత్రం తీయాలని నడుంగట్టాడు. ఆ చిత్రం బయటకు రావడంతో సనాతనుల్లో తీవ్రమైన ఆందోళన కలిగించింది. చాలా ప్రతిఘటన గూడ వచ్చింది. కాని ఆయన ఏమీ లెక్కచేయలేదు. అందులో హీరోయిన్ కాంచనమాల. చిత్రం గొప్ప విజయం పొందింది. ఆ చిత్రానికి భీమవరపు నరసింహారావు మ్యూజిక్ డైరెక్టరుగా ఉన్నాడు. ఆ పాటలు ఎంతో ప్రజాదరణ పొందాయి. సాంఘిక విప్లవానికి మాలపిల్ల నాందిపలికింది.

## రైతుబిడ్డ

అంతటితో ఊరుకున్నాడా? జమీందారీ విధానాన్ని దుమ్ము తూర్పురబట్టే రైతుబిడ్డ చిత్రాన్ని తీయడానికి పూనుకున్నాడంటే ఎంత దమ్ముండాలి?

సారథి ఫిలిమ్స్ డైరెక్టర్ల బోర్డు ఛైర్మన్ చల్లపల్లి రాజాగారు గూడ అందుకు ఏమీ అభ్యంతరం చెప్పలేదు సరిగదా చేయూత గూడ యిచ్చారు.

ఒకనాడు నాకు గుంటూరుకు టెలిగ్రాం వచ్చింది. వెంటనే మద్రాసుకు రమ్మని. సెంట్రల్ స్టేషన్‌కు ఆయన వచ్చాడు. కారులో పోతూ అన్నాడుగదా "నిన్నెందుకు పిలిచానో తెలుసా? నీవు రైతుబిడ్డలో పాటలు వ్రాయాలి. హీరో రామిరెడ్డి వేషం కూడా వెయ్యాలి" అని చెప్పాడు. నాకేం తోచలేదు. పాటలు వ్రాయడం సరేగాని వేషం వద్దండీ అన్నాను. నీవు ఎదురు మాట్లాడడానికి వీల్లేదని శాసించాడు. చాలా సంవత్సరాలు ఇద్దరం ఒకచోటనే వుండేవాళ్ళం. స్నేహితులం, ఎలా కాదంటాను సరే అన్నాను.

బళ్ళారి రాఘవ రైతు నరసి పాత్ర ధరించాడు. సూర్యకుమారి రైతుకూతురు. గిడుగు సితాపతి జమీందారు. నేను రైతు ప్రతినిధి రామిరెడ్డి, సూరిబాబు, ఎస్. వరలక్ష్మీ రైతుగీతాలు ప్రబోధచేసే ప్రచారకులు.

డైరెక్టర్‌గా రామబ్రహ్మంగారు. రచన గోపీచందు, తాతాజీ. అసిస్టెంటు డైరెక్టర్సుగా మాడపాటి రామచంద్రరావు (వెల్రుబాలెం) కపిల కాశీపతి, కాటూరి మోహన్ ఈ విధంగా నిర్ణయమైంది.

ఎమ్.పి.పి.సి. స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. సర్ కె.వి. రెడ్డినాయుడు గారు రామబ్రహ్మంగారి సామర్థ్యాన్ని, సాహసాన్ని ఎంతో మెచ్చుకొని, మద్రాసులో తెలుగువాళ్ళ పేరు నిలబెడుతున్నాడని శ్లాఘించారు.

ఆ పిక్చరు కథాగమనం కృత్యాద్య వ్యవస్థను తెచ్చిపెట్టింది. జమీందారులు పిక్చరును బ్యాన్ చేయిస్తారేమోనని అడుగడుక్కు అనుమానించడం జరిగింది. ఎప్పుడూ ఆయన ఆందోళనలో మునిగివుండేవాడు. ఎలాగైనా ఆ చిత్రాన్ని బయటకు తీసుకురావాలని భల్లూకపు పట్టుపట్టాడు.

సాయంత్రం కాగానే టాపుతీసిన కారులో ప్రతిరోజు విశ్రాంతికి బీచికి వెళుతూవుండేవాడు. ఆయన వెంట నేనూ తయారు.

ఆయన వెళ్ళే సమయాల్లో మద్రాసులో గొప్ప క్రిమినల్ లారు. బారిష్టరు వి.యన్. ఎతిరాజు పెద్ద కారులో షికారు వస్తూ వుండేవాడు. రామబ్రహ్మంగారు కనపడగానే ఆయన విష్‌చేస్తూ వుండేవాడు. ఇలా ప్రతిరోజూ జరుగుతూ వుండేది. ఆయనకు రామబ్రహ్మంగారెవరో తెలియదుగాని రామబ్రహ్మంగారిని చూడగానే విష్‌చేసేవాడు. "రాఘవయ్యా ఎవరీయన? ప్రతిరోజూ నాకు నమస్కరిస్తాడు" అని నన్నడిగారు రామబ్రహ్మంగారు. ఆయనెవరోకాదండి, మద్రాసులో ప్రసిద్ధి చెందిన లాయర్ వి.యన్. ఎతిరాజు అని చెప్పాను. అందుకు ఆశ్చర్యపడ్డాడు. అసలు సంగతేమిటంటే రామబ్రహ్మంగారి హుందాతనం, ఆయన ఖద్దరు డ్రస్సు, ఆ రోజుల్లో ఆయనకున్న కారు – వాటిని బట్టి ఆయన ఈయనెవరో గొప్పవాడని నమస్కరించేవాడు. అటువంటిది రామబ్రహ్మంలో ఉన్న ఆకర్షణ.

రైతుబిడ్డ షూటింగు జరుగుతూ వుంది. లాడ్జిలోనే ఆర్టిస్టులకూ టెక్నీషియన్లకూ, అందరికీ భోజనం పెడుతూ వుండేవారు. ఆయన ఆజ్ఞ లేనిదే ఎవరూ కాంపౌండు దాటి బైటికి వెళ్ళడానికి వీల్లేదు. అది సుగ్రీవాజ్ఞ. ఆర్టిస్టుల్లో ఒకతను బజారులోకి వెళ్ళి తాగి అల్లరి చేశాడు. ఈ సంగతి మర్నాడు ఉదయం ఆయనకు ఎవరో చెప్పారు. వెంటనే అతన్ని పిలిచి చెడామడా చివాట్లు పెట్టడం జరిగింది. ఆ కోపంతో అతడు సాయంత్రం కత్తి తీసుకొని రామబ్రహ్మంగారిని పొడుద్దామని దూసుకుని లోపలకు వచ్చాడు. అందరూ ఏమి జరుగుతుందోనని పరుగులు తీశారు. రామబ్రహ్మంగారు తాంబూలం వేసుకుంటూ హాల్లో కూర్చున్నాడు. అతడు ఆయన్ను చూచే దిగ్భ్రమ చెంది ఆ కత్తిని కిందపారవేసి ఆయన రెండుకాళ్ళూ పట్టుకొని బావురుమని ఏడ్చి, క్షమించమన్నాడు. ఫర్వాలేదులే పొమ్మని, అతనికి కాఫీ ఫలహారం పెట్టించమని ఏర్పాటు చేశాడు.

రామబ్రహ్మంగారికి తమాషా కబుర్లంటే భలే సరదా. ఎప్పుడూ కిలకిల్లాడుతూ నవ్వులతో ప్రతిధ్వనించేది సారధి ఆఫీసు. అడుసుమల్లి బసవయ్యగారి వద్ద స్టిల్సు డిపార్టుమెంటులో ముసునూరి సత్యం అంటే యిప్పుడు జై హింద్ సత్యం వర్కు చేస్తూవుండేవాడు. సత్యాన్ని పిలిచి, రోజూ గమ్మత్తు కబుర్లు చెప్పించుకుంటూ కాలక్షేపం చేసేవాడు. సారథి ఆఫీసు ఎప్పుడూ జనంతో కిటకిటలాడుతూ ఉండేది. చందాలకు వచ్చేవాళ్ళతో సహాయానికి వచ్చేవాళ్ళతో కోలాహలంగా ఉండేది. చేతులో డబ్బుంటే లాకేత్వం ఆయన నిఘంటువులో లేదు. వర్షం కురుస్తూ వుంటే హాయి ఫీలయ్యేవాడు. ఫ్యాను గాలంటే మహా యిష్టం.

ఆర్టిస్టుల సాధక బాధకాలు ఆయనకు తెలిసినట్లు ఎవరికీ తెలియవు. ఒకటవ తేదీ వచ్చేటప్పటికి అందరికి తప్పకుండా జీతాలు అందించేవాడు. లేకపోతే భార్య మెళ్ళో నగలైనా బ్యాంకులో తాకట్టుపెట్టి తెచ్చి ఇచ్చేవాడు.

రైతుబిడ్డ తీసే రోజుల్లోనే ఏమ్.పిపి.సి. స్టూడియో అనగా ఇప్పటి జెమిని స్టూడియో రామబ్రహ్మంగారి ఆధిపత్యం క్రిందకు వచ్చేసింది. శైలిన్‌బోస్, ఘటక్, కెమెరామెన్లు, సౌండింజనీయరు విశ్వం, మేనేజర్లు మహదేవన్, సీతారాములు – వీళ్ళందరూ రామబ్రహ్మంగారి యాజమాన్యం కింద పనిచేస్తుండేవారు.

రైతుబిడ్డ సెట్టులో ఒకనాడు నేను, రామబ్రహ్మం, బళ్ళారి రాఘవగారు కూర్చుని మాట్లాడుకుంటున్నాం. అప్పుడు రామబ్రహ్మంగారన్నారుగదా "ఏమండి రాఘవగారూ! మీరూ నేనూ ఈ పిక్చరులో కలుసుకున్నాం. దేశంలో ప్రజలు గొప్పగా ఎక్స్‌పెక్ట్ చేస్తారు. కళాత్మకంగా ఉండాలి ఈ చిత్రం" అని హెచ్చరించాడు. అప్పుడు రాఘవగారు "అయ్యా! రామబ్రహ్మం! నీవు ఆ ఆలోచనలు పెట్టుకోవద్దు. నేను అటువంటి అభిప్రాయాలతోనే చెడ్డాను. "ద్రౌపది మానసంరక్షణం"లో ఆ ఆశయాలతోనే యాక్టు చేశాను. కాని మీరు తీసిన 'వస్త్రాపహరణం' ముందు ఎగిరిపోయింది.

నేను ఒకటి చెప్తాను విను. ప్రాక్టీసువస్తే సక్సెస్‌ఫుల్ లాయర్. బాగా డబ్బొస్తే సక్సెస్‌ఫుల్ పిక్చరు. ఇదీ కొలత. కళ అనేమాట తర్వాత సంగతి. ముందు వ్యాపారం సంగతి చూడాలి" అన్నాడు. అప్పుడు రామబ్రహ్మంగారు పకపకా నవ్వి "ఆచారిగారూ! బలే సలహా యిచ్చారే" అన్నాడు.

ఎలాగైతేనేం ఎన్నో సమస్యలను ఎదుర్కొని రైతుబిడ్డను పూర్తిచేసి రిలీజ్ చేశాడు. అప్పటి ప్రభుత్వం జమీందారీ ఏరియాల్లో ఆ చిత్రం ప్రదర్శించరాదని ఆంక్ష విధించింది. మాలపిల్ల తీసిన వెటనే మాజీ మంత్రి కడప కోటిరెడ్డిగారు, రామసుబ్బమ్మగారు రామబ్రహ్మంగారి దర్శకత్వం క్రింద ఒక చిత్రం "ఇల్లాలు" తీయించారు. ఆ చిత్రంలో మ్యూజిక్ డైరెక్టరుగా మాస్టరు సాలూరి రాజేశ్వరరావుగారికి మొదట అవకాశమిచ్చింది రామబ్రహ్మంగారే.

రైతుబిడ్డ నిర్మాణానంతరం కోయంబత్తూరు శ్రీరాములు నాయుడుగారు 'అపవాదు' అను పిక్చరు తీయడానికి రామబ్రహ్మం గారిని డైరెక్టరుగా ఎన్నుకొన్నారు.

ఇలావుండగా మద్రాసుకు ఎమ్.ఎన్. రాయ్‌గారు వచ్చారు. ఆయనకు రామబ్రహ్మంగారు సారధి ఆఫీసులో ఒక డిన్నరు యిచ్చారు. మద్రాసులో పత్రికావిలేఖరులను, ప్రముఖులను కూడా

ఆహ్వానించడం జరిగింది. ఆ డిన్నరు ఎలా యివ్వాలీ అన్న చర్చానంతరం నాన్‌వెజిటేరియన్ అయితే బాగుంటుందని కొందరు సలహాయిచ్చారు. రామబ్రహ్మంగారు ప్యూర్ వెజిటేరియన్ అందువల్ల ఆ బాధ్యతను నాకప్పగించారు నేను ఘటికులైన వంటవాళ్ళచేత పలావ్ తయారుచేయించాను. డిన్నరు జరుగుతూ వుంది. చివరి అయిటం వచ్చేటప్పటికి పెరుగు పెరుగు అని కొందరు అడిగారు. నేను పెరుగు సంగతి మరచిపోయి ఆ అయిటం మాటే అనుకోలేదు. రామబ్రహ్మంగారు ఆందోళన పడుతూ వున్నాడు. ఇంతలో ఎమ్. ఎన్. రాయ్ లేచి ఒక ఉపన్యాసం దంచేశాడు. రష్యామీద జర్మనీ యుద్ధం ప్రకటిస్తుందని ఆ సమావేశంలో ఖండితంగా చెప్పాడు. పత్రికావిలేఖరులు ఆయనపై అనేక ప్రశ్నల వర్షం కురిపించారు. ఆయన సమాధానాలు చెప్పి తర్వాత మీరే నిజం తెలుసుకుంటారులే అని కులాసాగా కాలక్షేపణం జేసి వెళ్ళాడు. ఫిలిం నిర్మాణంలో వున్నా 'ప్రజామిత్ర' సంపాదకీయాలు వ్రాయడం, పత్రిక నడపడంలో శ్రద్ధ చూపడం మానలేదు. ప్రతివారం ఆంధ్ర రాష్ట్రాన్ని గురించి 'రాష్ట్ర గీతికలు' అనే పద్యాలు నాచే వ్రాయించి, ప్రకటించేవాడు. ఆయన వద్ద ఒక స్వభావం ఉంది. తనకు అక్రమమని తోచిన ప్రతి అంశంపైనా కొమ్ములు తిరిగినవాడినైనా లెక్కచేయకుండా విమర్శించేవాడు. ఆ రోజుల్లో ఒక బోగస్ సినిమా కంపెనీ బెజవాడలో ఏదో వెలసిందని దానిపై ఎన్నో విమర్శలు వ్రాసి ప్రకటించాడు.

## బెస్టు డైరెక్టరు

తర్వాత అపవాదు తీయడానికి కోయంబత్తూరుకు మకాం మార్చాడు. మేమంతా ఆయన వెంట బయలుదేరి పోయాం. ఆ సమయంలో ఆంధ్రపత్రిక వారు ఒక ఫిలిం బ్యాలెట్ నిర్వహించారు. బెస్టు డైరెక్టరు ఆ సంవత్సరం ఎవరు? అని అందుకు ప్రజాభి ప్రాయం ఓట్ల ద్వారా సేకరించారు. రామబ్రహ్మంగారికి అఖండమైన మెజారిటీ వచ్చింది. మద్రాసులో ఆయన ఆంధ్రపత్రిక వారు గొప్ప నటరాజ విగ్రహం బెస్టు డైరెక్టరు చిహ్నంగా యిచ్చి సన్మానించారు. ఆ విగ్రహంతో కోయంబత్తూరు స్టేషనులో రామబ్రహ్మంగారు దిగగానే ఆర్టిస్టులు, పురప్రముఖులు అందరూ జయజయ ధ్వానాలతో ఊరేగిస్తూ ఆయన్ను సెంట్రల్ స్టూడియో వద్దకు తీసుకొనిపోయారు.

ఆ 'అపవాదు' చిత్రానికి శ్రీ కె.యస్. క్రాశరావుగారిని హీరోగా ఎన్నుకుంది రామబ్రహ్మంగారే.

తర్వాత కె.యస్. ప్రకాశరావుగారు హీరోగా 'పత్ని' చిత్రం తీశాడు.

కొన్నాళ్ళకు అక్కినేని నాగేశ్వరరావుగారికి 'మాయలోకం'లో , శరాబందిరాజు పాత్ర యిచ్చి ఆ చిత్రం పూర్తిచేశారు. పంతులమ్మ చిత్రం గూడా ఆయన నిర్మించిందే. పల్నాటియుద్ధం తీసి అందులో బ్రహ్మనాయుడు పాత్రను అహింసవాదిగా చిత్రించి, తన దూర దృష్టిని ప్రదర్శించాడు. అందుకు అందరూ ఆయన్ను ఎంతో ప్రశంసించారు.

రామబ్రహ్మంగారిది దొందు శరీరం. బాధలను ఎక్కువ ఓర్చురోలేరు. పైగా అతిమూత్రవ్యాధి, మధుమేహం జబ్బు వుంది. చివరకు ఆ జబ్బువల్లనే ప్రణంలేది కాలగర్భంలో లీనమైపోయాడు. ఆనాడు ప్రతి ఆంధ్రుడు అంత విప్లవ భాగాలుగలవాడు హిందీ ఫీల్డులో గూడ పుట్టలేదని కన్నీరుగార్చాడు. పత్రికలన్నీ పతాక శీర్షికలతో ఆయన మరణాన్ని గురించి సంతాపాన్ని తెలియజేశాయి. ఆయన ఎందరినో నూతన ఆరిస్టులను, టెక్నిషియన్లను సృష్టించిన చిత్రబ్రహ్మ. అంతటి ధైర్యస్థైర్యాలుగల విప్లవ భావుకులు ఎవరున్నారు?

రైతుబిడ్డ, మాలపిల్ల చిత్రాల నెగటీవులను మాత్రం భద్రంగా కాపాడి, సారధి ఫిలిమ్సు వై. రామకృష్ణ ప్రసాద్‌గారు పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూటుకు యిచ్చారు. అవి అక్కడ సురక్షితంగా వున్నాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే రామబ్రహ్మం బహుముఖ ప్రజ్ఞాశాలి. రాజకీయాలు కాచి వడపోసిన దేశాభిమాని, స్నేహ పాత్రుడు నియమం తప్పని ఖద్ధరుధారి. మంచి వక్త. 'గండికోట పతనం' నాటకం వ్రాసి అనేక గ్రామాల్లో ప్రదర్శింపజేశాడు. రేడియోల్లో గూడ ప్రసారం చేయించాడు. 'గండికోట పెమ్మసాని తిమ్మానాయుడు' అను పుస్తకాన్ని గూడ రచించి, ప్రకటించాడు, ఆయన ఎందరికో సహాయంచేసి పైకితెచ్చాడు. ఆ మహామహునకు నా శ్రద్ధాంజలి!



**– కొసరాజు**

**రాఘవయ్య చౌదరి**

**(1905–1977)**



Sakhi






ESTD 1984
Sakhi

SRIKRISHNA
JEWELLERS







ESTD 1984
Sakhi

Sakhi

Sakhi
















PERFORMING ARTS CEN


దీపావళి వేడుకలు



Diamond & Gold Jewelry Exhibition!
BRAINS
NOW ENROLLING
614-427-0000
SHAMROCKS

# టాకో దీపావళి వేడుకలు






Wish you a happy and prosperous Diwali.

A Time To Celebrate Life. A Time To Safeguard Life.



**Erik Brown**
Agent, New York Life Insurance Company
CFP®
Ph: (614) 659-8243
browne@ft.newyorklife.com
New York Life Insurance Company
5455 Rings Rd, Ste 200
Dublin, OH 43017

Let us work together to help you prepare for a successful financial future for you and your family and help keep the lamp of the hopes and aspirations of you and your family burning.

NEW YORK LIFE Insure. Invest. Retire.

# ఆటల పోటీలు

## TACO SPORTS



















Century 21

REAL ESTATE PROFESSIONALS

**Prasad Kota**
614.371.1516
Licensed Realtor and Investor

**Primas Properties**
Real Estate Services

http://www.primasproperties.com
prasad@primasproperties.com

Century 21 Capital
Gold
4227 Avery Road
Hilliard, Ohio 43026
614.876.2121

# ఆటల పోటీలు



























# ఆటల పోటీలు












## 2017 - 5K Run / Walk






*Season's greetings and best wishes*

*from*

USG

# United Software Group

END-TO-END IT SYSTEMS | SERVICES | SOLUTIONS PROVIDER

Address :

565 Metro Place South, Suite 110, Dublin, OH 43017

Phone : 614-791-3223; Fax : 866 764 1148

E-mail : hr@usgrpinc.com, Web : www.usgrpinc.com

ERP Analysts

We do IT

*An Inc 500 and CMMI Level 3 Appraised company*

- Oracle Platinum Partner
- Inc 500 fastest growing privately held
- Business First fast 50 - 4 years in a row
- #85 in Deloitte Tech. Fast 500 in NA
- ISO 9001 & 27001 certified corporate
- SBA 8(a) certified company
- Minority Business Enterprise (MBE)
- GSA schedule 70 holder

Sponsor kids

ERPA family and friends founded sponsor kids foundation to educate and support unfortunate kids across the world. www.sponsokids

Contact ERPA

Primary Business Address
425 Metro Pl N
Suite 510
Dublin, OH 43016

Phone: (877) 666 ERPA
Fax: (888) 432 0204
e-mail: info@erpanalysts.com
web: www.erpanalysts.com

ORACLE Platinum Partner CMMI GSA SBA Inc.